కృతజ్ఞత

ఈ భజనావళి పంచమప్రచురణను తయారుచేయుటకు తోడ్పడిన కవులకు, ఆచార్య రంగాగార్కి, పత్రికాసంపాదకులకు తదితరులకు.

ఇందు ప్రచురించిన పాటలు రెంటిని ఎందుండి సేకరించినది జ్ఞాపకములేమిచే అచట పేర్కొనజాలక పోతిమి. కంభంపాటి సత్యనారాయణగారి "మాగోడు" భద్రయ్యగారి "మరచారా"లు చిత్రగుప్తనుండి, నాగరాజు "రైతురాజ్యం", "భూదేవి మన భూదేవి" వాహినినుండి సేకరించితిమి.

కందుల ఓబులరెడ్డి,
అధ్యక్షుడు.

గౌతు లచ్చన్న,
కార్యదర్శి.

ఆంధ్రరాష్ట్ర రైతు రక్షణసంఘం.

IV

2807/21

సమర్పణ

మన

* "కర్షకోద్ధారకుల"కు

రైతాంగము స్వధర్మనిర్వహణమందు త్యాగశక్తిని ప్రచురించగలడా? నిద్రాణులై యున్న రైతు, నిరక్షరకుక్షి యైన రైతు, అభాగ్యుడు, అసహాయుడైన రైతు జమీందారుల నెదుర్కొనగలడా? ఖైదులం దుండగలడా? ప్రాణాల విడగలడా? రైతునుమించిన వీరు డెవ్వడు? రైతుబిడ్డకు అడ్డెవ్వరు? మృత్యువును జయించునది, బాధల కోర్చునది, నిర్బంధముల నలక్ష్యించునది రైతే! ఆంధ్రరైతే! అని తన జీవితాసువుల వదలుచుండిన బొబ్బిలివీరుడు వీరాతివీరుడు.

1921 లో రాజమండ్రిజైలులో ఘుర్జించినాడు. ఆయనే ఆంధ్రరైతుకు ఆదర్శపురుషుడు సూరన్న.

వారిమాటకే 'పాట' నర్పించుచున్నాము.

జి. లక్ష్మీనారాయణ.

ప్రథమ ప్రచురణ శ్రీ నాగళ్ల కృష్ణయ్యగారికి అంకిత మీయబడెను. రెండవ ప్రచురణము కీ॥ శే॥ పింగళి సూర్యనారాయణగారిని స్మరించినది.

మూడవది రైతాంగవిద్యాలయ విద్యార్థులకు, నాల్గవది నెల్లూరు వెంకట్రామానాయుడుగారి కొసగబడినది.

* ఆచార్య 'రంగా'గారికి చిత్తూరుజిల్లా రైతులు, 'కర్షకోద్ధారక' అను పేరిడిరి. వారాపేరు తమకంటె హెచ్చుగా అర్హులైన బొబ్బిలి 'కవల' వీరుల కొసంగిరి. వారిలో యీ 'రైతుభజనావళి' పంచమ ప్రచురణ భర్త ప్రథములు.

ఉపోద్ఘాతము

రాజకీయ హక్కులు కొన్ని మన ప్రజలకు రానున్నవి. కాని సంపూర్ణ స్వరాజ్యమే కార్మిక కర్షకుల అభిలషణీయము. రానున్న స్వరాజ్యపు భారతావనిలో, రైతులకు రక్షణ, కార్మికులకు కాపుదల అగత్యము. ఇప్పటివలె, రైతులను జమీందారులు పీల్చి పిప్పిజేయరాదు; కార్మికులను కోటీశ్వరులు కష్టపెట్టరాదు. దేవుడొకడుంటే, అతడీ విశ్వమందు నిల్చియుండదలంచుకుంటే, ప్రజల నెల్లరిని రక్షించే భారము తన నెత్తిమీద పెట్టుకోవలెను. తుప్పుపట్టిపోయిన సాంఘికాచారములు, బూజుపట్టిన పురాణములు, విప్లవ తుపానులో యెగిరిపోవలసినదే!

ప్రపంచమందొకచోట రైతులు రాజ్యానికి వచ్చినారు. కూలీలు పెత్తనము చేస్తున్నారు. కోటీశ్వరుల కచ్చట తావులేదు. తినటానికితిండీ, పరుండటానికి పడక అచ్చట యెల్లరికి కరవులేకున్నవి. ప్రజాసామాన్యమునకు పరువు ప్రతిష్ఠలచ్చట లభ్యమగుచున్నవి. ఆంధ్రప్రజలుకూడ ఆలాంటి స్వరాజ్యమునే కాంక్షించుచున్నారు.

ఇది కష్టాలకు కట్టడికల్గించే కలియుగం. పనికిరాని దేవుడూ, దెయ్యము యీకాలంలో పారిపోవాలిసిందే! నష్టకారక

మైన అన్ని సంస్థలు, ఆచారాలు, ఆరామడదూరం వెళ్లాలిసిందే! జ్ఞానమే యీకాలపు దేవాలయం. సేవయే యిప్పటి భక్తి స్వరూపం. సర్వజనశ్రేయమే యీనాటిప్రజలు కోరు వరప్రసాదము. పరస్పర సహకార సంపదే యీదినపు కామధేనువు. పరులహింసించి, స్వాభిమానమును ప్రేమించి; పలువురిని పీడించి, కొలదిమంది వ్యక్తులకే ధనదాహము తీర్చు యిప్పటి దౌర్భాగ్యపు ధనధాన్య విభజనపద్ధతియే యీయుగపు యజ్ఞపశువు.

భారతావని యందంతటిలో, ఆంధ్రానవే ప్రప్రథమమున, సాంఘిక తత్వము నిర్వచింపబడినది. ఆంధ్రుల సాంఘిక వాదానికి శ్రీఉన్నవ లక్ష్మీనారాయణగారు మాటలపొందక కల్పించిరి. నాభగ్నప్రయత్నములద్వారా. సమత్వధర్మానికి కార్యరూపమొసంగ బ్రయత్నించిన ఆంధ్రావనియందీ సామ్యవాదమును సుస్థిరపరచుటలో, రైతులు, హరిజనులు భజన చేయుచున్నారు. ఈనాటి జాతీయయోధుడైన శ్రీ జవహరులాలు నెహ్రూగారి దివ్యవాక్కులు సంస్మరింపదగియున్నది. రానున్న రాజ్యాంగాధికారము ఏపేరునవైననేమి పెట్టుబడిదారులకే పంచియిచ్చు పెత్తందారులవంచి, రైతాంగ రక్షణజేయు యోధులకీ భజనావళివిజయము కల్గించుగాక. రైతు రాజ్యస్థాపన కుపకరించుగాక.

మనప్రజలు సాధింపబూనిన సంపూర్ణ స్వరాజ్య సంపాదనకై 1933 నుండియూ అటు జర్మాయందు, ఇటు ఆంధ్రావనియందు యీభజనావళి యుపకరించినది. రైతాంగ విద్యాలయ

హృదయ దుందుభులతో, దాక్షిణాత్య రైతు యుద్యమ ప్రధానతత్వమును తనగీతములచే నిర్వచించిన శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడు, రైతుసంఘనిర్వాహకులు, శ్రీ న్యాపతి నారాయణమూర్తి, నన్నపనేని వెంకటసుబ్బయ్య, గౌతు లచ్చన్న, మల్లంపాటి చెంచురామయ్య, ప్రభృతుల కంఠాని నాధములతో భజనావళితత్వము ప్రకటితమైనది.

మూడవముద్రణమునుండి యీ తొమ్మిదవముద్రణకు రైతుభజనావళి పన్నెండుమాసాలలో పెరిగినదే? కారణమా? ఆంధ్రుల యాదరణయేనా? వారి అవసరముకూడ. రైతాంగప్రచారపు పెంపుకూడ. రైతుసేవా దళాలేకాక, కాంగ్రెసుప్రచారకులు, నాయకులుకూడ 'రైతుభజనావళిని' ఆదరించిరి, శరణుజొచ్చిరి, వుపయోగించిరి! ఇందులకొక గొప్ప కారణముకలదు. రైతాంగపు అవసరాలనేగాక, హృదయాంపు ఆవేదనను, ప్రేమంపు ఆశయాలను 'భజనావళి' కొంతవరకు ప్రతిబింబించింది; ప్రజ్వలింపచేసింది, ప్రోత్సాహించింది. కాంగ్రెసునకు రైతాంగముతో యెన్నికల సమయాన అవసరంకల్గింది. రైతాంగఅభ్యర్థుల నంగీకరించ లేకుండినా, రైతాంగప్రణాళికను మ్రింగలేకున్నా, రైతు ప్రమాణపత్రములు సహించలేకుండినా, రైతుహృదయ ప్రతిబింబమగు 'రైతుభజనావళి'ని కాంగ్రెసు శిరసావహించింది. ఇదియూ గొప్పవిజయమే! ఐనను ఆంధ్రకవులింకా కాలానికి తగినంత వేగము, వేడి, వుత్సాహము ప్రకటించ లేకున్నారా యనిపిస్తుంది. జాతీయులకు 'భారతమాత'

యెంతపవిత్రమో, భారతీదేవి ఆరాధన, యెంతఅవసరమో, రైతాంగమునికు, భూదేవి, నాగేలు, కొడవలి, కవ్వము అంతగా పూజార్హము. జాతీయవాదు లెంతగా జాతీయపతా కాన్ని లేపుచుందురో, కార్మిక, కర్షకులు తమ సుత్తె, చేబాడిశ, నాగలి, కొడవలికై నిల్చు 'యెర్రజెండా' నంతగా ప్రేమించాలి! ఏరి, మనప్రజల స్వధర్మనిష్టాపరుల జేయుకవులు? రైతాంగమునకు నూతన భావజ్యోతిని ప్రసాదించు గాయకులు? కార్మిక, కర్షకులకు పూజనీయమై నూతన "భువనేశ్వరి"ని ప్రతిష్టాపించు అభినవ "వేదా రణ్యు"లు?

ఆంధ్రకవి, గాయక, దళాధిపతులకు అభివందనాలు! వారిప్రతిభ 'రైతుభజనావళి' ద్వారా భారతీయులందరికే గాక, వివిధదేశీయులకుగూడ ప్రకటింపబడుచున్నది, భార తీయభాలం బెంతగానో వారిచే సృజింపబడిన భజనావళికి చిత్రవిచిత్రమైన 'విశ్వామిత్ర' సృష్టి చేయబడుచున్నది. ఆంధ్రయాధునిక కవిసార్వభౌముడైన 'పున్నవ' (లక్ష్మీనారా యణ)కు అఖిలభారత కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడీర మే సువర్ణ (ధాన్యరాశి) అభిషేకమొసంగినది.

యీ తొమ్మిదవముద్రణ (ఐదవప్రచురణ)కు నూతనా లంకారముల దయచేసిన ఆంధ్రసృష్టికర్తలకు వందనాలు; నవ్యచైకన్యము, 'పోజ్వలంపు మణిమయ' ధాన్యరాసి, అలసటజెందని నూతన 'వసంతా'న్ని విరజిమ్ముచున్న మన 'శెట్టిపల్లికి' ఆనందమయమౌ అభివందనాలు.

ఆంగ్లమునందు యీపాటలు కొన్ని తర్జుమాచేయబడి వివిధరాష్ట్రి రైతుసేవకులకు ప్రోత్సాహము కల్గించుచున్నవి. హిందీయం దిప్పటికే కొన్నిపాటలు బయల్వెడలినవి. త్వరలో అఖిలభారత రైతాంగయుద్యమమునకు ఆంధ్రకవీశ్వరుల యీ భజనావళి నూతన తేజము కల్గించునని విశ్వసించుచున్నాను. రైతాంగ సేవాదళములు, ఆంధ్రదేశమునందేకాక, అఖిలభారతావనియందు బయల్దేరి, నానాజాతి గాయకుల భజనావళులచే ప్రజల మేల్కొల్పునను ఆశకలదు. ఆంధ్రులు అఖిలభారత రైతులోక సేవయందు ముందంజవేయు చున్నందులకు ఆనంద మొందుచున్నాడ.

రైతాంగ విద్యాలయము,
నిడుబ్రోలు,
1—5—1937.

సంపాదకుడు.

నవయుగ ప్రభాతము

తెలివిగోల్పోయి, "నేనెసూ—ధీయుతుండ"
ననుచు యుప్పొంగు మూర్ఖుడా!
అభినవంపు
టుదయరేఖలు తూర్పున—నుదితమయ్యె:
నూతనంబగు యుగము భా—నూదయంబు
కరణిఁ గడువేగముగ వచ్చు,
కన్ను తెరచి
దీర్ఘదృష్టిని నిగిడించు!
తెల్లబోయి
చిలిపికలహంబులను నేల—చిక్కపడుదొ?
అడుగుదొరకని అనుమాన—పంబునిధిని
నీదుభావంబులను నేల—యీదఁజేతొ?
విధిని ప్రత్యక్షముగగాంచు—వెఱ్ఱియేల?
వింతయును చీకటిమయంపు—వీధిసుమ్ము.

అయిన దానను దుముక నీ—కవసరంబె
తప్పదింకయు ధైర్యమం—తటినిబూని,
ఘనహిమాద్రినిభేదించి—కదురయమున
భూతలము చుంబనముచేయు—పూన్కితోడ
ఊర్మికలనెత్తిప్రవహించు—ఉజ్వలంపు

జాహ్నవీనదీతోయంపు—సరణి, నీవు
భావియుగదర్శనమునకు గ—ర్వముగ నిలువు!
ఎన్నియాటంకములువచ్చి—యెదురుకొనిన
వెన్నుచూపక ధైర్యంపు—విభవమొప్ప
విజయభూషితుడగుచు వే—వేగ వెలుగు!!
భావియుగదర్శనముకు గ—ర్వముగ నిలువు!!!*

మార్పే ఈ యుగధర్మము

ఎల్లప్పుడును నొకేగతి నెట్లుజరుగు?
మార్పు సర్వప్రపంచ ధర్మంబుచూడ
మనువుటాచారములు నేడు పనికిరావు
సల్పవలయుఁ గాలోచిత సంస్కరణలు.

గో॥ గోపాలకృష్ణయ్య, (చిత్రగుప్త.)

*రవీంద్రుని భావాలను గరిమెళ్ల సత్యనారాయణగారు పద్యరూపంలో పై విధంగా "వాహిని"లో వ్రాశారు.

కలడో లేడో

సర్వసముడయ్యే
సర్వేశుడుంటే
కొందరు కోట్లతో
తులుకగనేలా?
ఎందరో కూటికే
కుందగనేలా? ౧

కరుణానిధియా
పరమేశుడుంటే
క్రౌర్యముజగతిని
ఏలగనేలా?
శాంతము ధూళిని
దొర్లగనేలా? ౨

ప్రేమమూర్తియా
ప్రభుడొకడుంటే
ద్వేషాలెన్నో
పెఱుగగనేలా?
రక్తపుటేరులు
పాఱగనేలా? 3

దీనరక్షుడో
దేవుడెఉంటే
దిక్కుదిక్కునా
దైన్యంబేలా?
తల్లిబిడ్డలకె
ఎడబాటేలా? ౪

నార్ల వెంకటేశ్వరరావు, (చిత్రగుప్త)

పిచ్చా

అతని పేరుతో
అన్యోహత్యల
కసలతడుంటే
హడలిపోవడా,
మతముపిచ్చుతో
మానవలోకం

మురుగెత్తించే
మొద్దాదైవం?
గణగణమోగె
గంటలచప్పుడు
మిథ్యాదైవము
మేలుకొల్పునా.

కోడాలి ఆంజనేయులు

మతము

భిన్నరూపము లెత్తవలదే—ఓ మతమ
భిన్నముగ మముచేయనలదే॥ ॥భిన్న॥

౧ కష్టాలు అనుభవించామే—ఇప్పుడు
కలవరము తెలిసికున్నామే॥
కలసిమెలసి యుండెదామే—ఇక
కాకులల్లెను మెలగుతామే॥ ॥భి॥

౨ ఆచారమును మార్చుకోనుమా—లేకున్న
అగచాట్లు మేము పడగలమా
అన్యులము యెప్పుడును కామే—మేము
అందరము అన్నదమ్ములమే॥ ॥భి॥

3 ఒక్కచోటను పుట్టినామే—మాకు
ఒక్కమ్మ ఒక్కయ్య యేనె
ఒక్కచోటను పెరిగినామే—మేము
ఒక్కచోటికె పోయెదామె॥ ॥భి॥

౪ దేవు డందఱివాడుకాడా—ఆతని
దర్శనము కొందఱికికాదా
దీనజనులంటేను తంటా? కాకుంటె
దేవళము నీయబ్బగంటా. ॥భి॥

గురునాథం, రామారావు

దేవుడు ధనికుల దాసుడా?

అర్చకుడు: మాదిగమల్లిగ—కుమ్మరితేర్కాడ మంగలి మంచెన్న
పాపమప్పుడే-కలియుగ మంతట-పండి పోయెనటర
తోళ్లగాబులో-దేవునిముంచి తొలిచిపెడుదువటర

ఆవము—బెట్టికాల్తువటర
మాంసము—బెట్టి పోతువటర
పాదిలో—బెట్టియూదువటర
చెన్నకృష్ణుడీ—పూజలకెల్ల—సమ్మతించునటర

కుమ్మరి: చెన్నకృష్ణుడు—త్రిప్పుచుండుతన—సారెనుఎల్లపుడు
చిత్రచిత్రముగ-ఘటములనెల్ల-చేయునుండునెపుడు
అగ్గిబుగ్గితో—అతనిఆవము—ఆరిపోవదెపుడు
పాతకుండలను—పోగుజేసి మఱి—పగులగొట్టునతడు

కులముల—గౌరవింపడతడు
గుణముల—గొప్పసేయునెపుడు
పాపము—పరిహరించునతడు

శెట్టి: గుళ్లుగోపురాల్ గట్టిదేవునికి—కొలువుసేయగలరా?
రత్నకిరీటము బెట్టి కేశవుని—రంజింపఁగలరా?
అమ్మవారికి పైడికంటెలను—అర్పించఁగలరా?
యేమిబెట్టనిది దేవుడుమీకు—యెట్లుకండ్లపడురా?

ఊరికె—వచ్చిదూకునటరా
కోరికె—లిచ్చిపోవునటరా

ఆశల—కంతువుండదటరా
చిలుముపదలనిది_యెవ్వనికైనను_ఛిద్రము
బోనటరా ?
పేదసాదల_భేదమెరుంగని పెద్దప్రభున్నతండు
తలచిన—తలపు లెరుగునతడు
పిలువక—పలుకరించునతడు
పేదల—పెద్దజేయుఘనుడు.

వ్రా॥ లక్ష్మీనారాయణ (నా

గుడిలోని దైవమా

౧ గుడిలోని దైవమా—ఆలింపవోయి
గుడిలోనిదయ్యమా—పైకిరావోయి,
నీపాదపూజకై—వెదకి తెచ్చినపూలు
నీపాదసేవకై—నింపితెచ్చిననీళ్లు
పనికిరావంటారు—మైలపడెనంటారు ॥గుడి॥
౨ మాలమెట్టిననేల—మాలముట్టినసీమ
మాలపాడినపాట—మాలలాడినమాట
మైలపడెనంటారు—పనికిరాదంటారు ॥గుడి॥
3 కట్టగుడ్డాలేక—గాసిల్లమన్నారు
కుడువకూడులేక—కూలిపోమన్నారు
నీగుడికిరానీరు—నినువేడికోనీరు
నిన్నురాతిగజేసి—నిలుపుకున్నారు ॥గుడి॥

పురిపండా అప్పలస్వామి

రైతుం జూడకపోతే!

ఆగునా జీవాలు
సాగునా లోకాలు
రాజుగా మనమెంచి
*రైతు జూడకపోతె
కైతునా
ఋణ్
పాశాలు తాపీసునా! ౧

ఆవు లంబాయంచు
అరచు రైతులయిండ్ల
కళ్యాణదేవతన్
కనుల జూడనినాడు
సౌభాగ్యమే తెంచునా?
దేశపున్
సిరిసంపదల్ నిల్చునా? ౨

పిల్ల పైరులమీద
చల్ల తెమ్మెరవీవ
గాంచి యానందించు
ఘనుని గాంచకపోతె
సృష్టినైజము గాంతువా
ప్రకృతిని
"సౌందర్యమిక నిల్చునా?" ౩

పగలు రాతిరిలేక
పాటుపడునా రైతు
కష్టగండ్లులన్ గాంచి
యాదరించకపోతె
రాజ్యమే యిలనిల్చునా
భూదేవి
భగ్నమైపోకుండునా? ౪

పొలములో రైతుండి
పొలికేక బెట్టగన్
జయభేరి మ్రోతలై
జగతి నిండకపోతె
వీర రక్తముపారునా?
ఎల్లెడల
ధీరత్వ మడుగంటదా? ౫

* శెట్టిపల్లి వెంకటరత్నం, గిరిరాజు రామారావు

మరచారా?

మరచారంటోయ్
మరచారా?
కాంగ్రెస్ వారలు
జాతీయవాదులూ॥ మ॥

మలమలఎండలో
మాడుతున్నా
వలవల చలితో
వణుకూతున్నా
జోరూవానలో
లెక్కచేయక
పిక్కబలంతో

గుక్కెడుగంజికి
త్రొక్కటపడుతూ
మిక్కిలి శ్రమచే

చిక్కినయోధుని॥ మ॥
పశువూ తానూ,
తానూపశువే;
మూగభాషలో
ముచ్చట్లాడుతు;
రాజూవారికీ
దోరూతున్నా
మానకదున్నే
మానవయోధుని॥ మ॥

కన్నూకన్నూ
కానని రాత్రీ;
నీరూగట్టీ;
నిద్దురమానీ;
కరిచేపామూ:
విరిగెనులూ;
నీమపుమంటచె
కాలేయోధుని॥ మ॥

అస్త్ర మానమూ
అఱ్ఱూవంచి
కల్గేనడుము

నిలుపకయుంచీ;
కమ్మనిపాటలు
కష్టం మఱచీ;
ఊడుపుచేలో
ఉఱలేయేకని;
చిక్కినకళ్లతో

రద్దీచేసిన
రవ్వంతైన
రభసంపీడక

మఱుక్కవజూచే
బక్క శరీరపు
భారతయోధుని॥ మ॥

పాలకొండ భద్రయ్య

రోషావజ్రం మాగుండె

ఘనులమంచు మీరుచేసెకఠినం
కనికర శీలం మానుంచి
గగనమవతలకు పోద్రోలిందోయ్
కష్టాశూలం మాగుండెన్
తలుకుములకుగా నాటిందోయ్.

ఓర్పు శీలం మానుంచి
వడకుచు వడకుచు పోయిందోయ్
రోషావజ్రం మాగుండెన్
రోజుకు రోజుకు కలిగిందోయ్.

యువతీ యువకుల
ఉడికే ఊహాలు
రగులుకుపోయె రక్తపురయముల్
పౌరులబలముల్ రణపరికరములు
రారండంటూ పిలిచాయోయ్.

"హరి"

లెమ్ము, లే లెమ్మూ

సుత్తీకొడవలి
హత్తినజెండా
కార్మికకర్షకులజెండా
చేతబట్టుకొని
పంతము దీర్పగ॥
లెమ్ము వేగమె
లెమ్మూ, లేలెమ్మూ॥
దేవదేవనను
బ్రోవుమటంచు
దేవులాడకూ
దేబెరించకూ॥
పుణ్యపాపములు
పూర్వకర్మలని
ప్రొద్దుపుచ్చకను
నిద్దురమేలుకో॥
నీవునమ్మినా
దేవుడెవుంటె.
కష్టకాలమున
గావడె ? నిన్ను
కష్టకాలమున
కావని దేవుడు
వున్నా వూడినా
ఒకటేనోయ్॥
ఎండలో వానలో
గంఘుచలిలో
ఎంతచేసినా
గొందుకదిగదె ?
పొట్టబట్టుకొని
పొద్దుగూకిలో
ఆచాకిరిచేసిన
కలి తీరదె ?

ముత్తేవి మాధవాచార్యులు

వూరుకుంటావేమి?

ఊరుకుంటావేల నోరైతురాజా
ఎలుగెత్తి నీహక్కు లెఱిగింపలేవా!
ఎలుగెత్తి నీశక్తి లెఱిగింపలేవా!
వీరసైనిక కరాభీలఖడ్గచ్ఛవుల్

ఘనశతఘ్నిముఖోద్గతవహ్నిగోళముల్
కర్షకాగ్రహఘోర కాలకూటజ్వాల
కార్మికరోషాగ్ని కాలానలజ్వాల
కాగలేవోయి, నీవది ముందు తెలుసుకో. ||ఊ||

పొట్టకన్నములేక కట్టుపుట్టములేక
ఎముకలరిగేట్టు లెన్నాళ్ళుకష్టింతు
నీకుటుంబవ్యయమ్మె కష్టమైపోవ
యీశిస్తుభారమ్ము నెట్లుమోసెదవోయి. ||ఊ||

యింటికడ్డముపడి యేడ్పుబిడ్డలగతి
తలపోసివిలపించు కులకాంతగనియైన
నాగేటికర్రుగాని నాహక్కులిమ్మనుచు
ఎలుగెత్తి నీగోడు నెఱిగింపలేవా. ||ఊ||

ఈదేశమీభూమి లీమేడ లీసుఖాల్
అన్నియున్ నీపాటునకు మారురూపులే
నీవు నాగలిబట్టి నేలదున్నుటచేత
ఎగురుచూనున్నారు యీలక్ష్మిపుత్రులు. ||ఊ||

ఏ బాడీబురదనో ఏవాడీముండ్లనో
పలుకష్టములుబడి పంటపండిస్తావు
కడుపునిండాకూడు కాన్పించదేమి
నీకష్టములకింక నియమంబు లేదా. ॥ఊ॥

దిక్కు లేదా మనకు,
తెన్ను లేదా మనకు

తొలగదాదాస్యంబు కలగదాస్వేచ్ఛ
మనబూమిక గూడులలో మనయెండు గుండెల్లో
స్వాతంత్ర్యసమరాగ్ని ప్రజ్వరిల్లిందంటె॥ తొ॥
మలమలామాడుచు మ్రగ్గిపోవుటకన్న
దిక్కులేదామనకు తెన్నులేదావేరె॥ తొ॥
ఎన్నాళ్లువేచినా ఎన్నాళ్లు ఓర్చినా
శాంతిలేదామనకు సౌఖ్యమె లేదా॥ తొ॥
ముప్పొద్దులందునా ముంకిమేకితోడ
పొలములోపలబడి నలిగిపోతున్నాము॥ తొ॥
ఇంటికొచ్చాముంటె ఇంతగంజెలేక
కడుపుమంటాతోడ కాలిపోతున్నాము॥ తొ॥
మనల బూమికలగొట్టి మనల మాంసముపిండి
ఎన్నాళ్లు ఏలుతారి ధనికులీదొరలు॥ తొ॥

తుమ్మల వెంకట్రామయ్య

మ్రింగి వేస్తున్నారు

మ్రింగివేస్తున్నారు లెండోయి, "లోకాలు"
క్రుంగిపోతున్నాయి, రండోయి.

కూడుగుడ్డాలేని ♦ కూలివారల మొరల్
వినకున్న కనకున్న ♦ వారేల వారేల
అన్నమో అనువారి ♦ కన్నెత్తిచూడని
వారేల భువిలోన ♦ వారేల వారేల. మ్రింగి॥

మెలమెల్లదరిజేరి ♦ కలరూపుదాచేసి
కులుకుతూ తెలుపకే ♦ గోయితీస్తున్నారు
తెల్లకళ్లనువిప్పి ♦ చల్లచూపులుచూచి
కల్లమాటలుతోటి ♦ పిల్లలనుబట్టేరు. ॥మ్రింగి॥

తళుకుబెళుకులతోటి ♦ తందనాలాడేరు
దాస్యపాశముసాచి ♦ తల్లులనుకట్టేరు
మంచిగాకనుపించి ♦ బంధువుగనమ్మించి
తిన్నయింటికెచేటు ♦ తెచ్చిపెడుతున్నారు. ॥మ్రింగి॥

కాలాగ్నితోడుగా ♦ ప్రళయానిలంబంపి
భస్మమౌతుండగా ♦ పకపకామంటారు. ॥మ్రింగి॥

కాజ రాధాకృష్ణశాస్త్రి
పురిటి సూర్యనారాయణరావు

నీ నాగలియె నీ కార్ముకము

౧ ముందరంజను వేసి, ముందుగా నీశక్తి
ముఖ్యంబుగాజూప లేలెమ్మ
అందమైనట్టి యీధరతలము నీదు
అరచేతిలోనుండు రారమ్మ.

౨ పన్నుభారము నెత్తి పగులగొట్టుచునుండ
మిన్నకుంటివి దేల భయమేమి,
వెయ్యారువిధములను వెలయునీహక్కులను
వేవేగదెల్పంగ రావేమి!

౩ పడరానిపాట్లను, పడియున్నయాకాల పద్ధ
తంతయుబోయె లేవయ్యా!
కన్నీరుగార్చెడి కాలమంతయుబోయె,
కర్షకాయిక మేలుకోవయ్యా!

౪ నీ నాగలియెనీకు, నిజమైన కార్ముకము
నీదున్నలేనీకు గుర్రాలు!
నీదు గుర్రాలుబూని నీకార్ముకముబట్టి
నీకుజడియవె యెల్లలోకాలు. ॥ముందరం॥

అప్పారావు, వావాం.

సేవ చేయని బ్రతుకేల

ఆలసింపగ గాదు కాలము
మిన్నకుండగ గాదుకాలము
ఇట్టివేళల "రైతుజనులకు"
సేవచేయని బ్రతుకులేలకో
ఇంటనుండి కబుర్లుపల్కెడి
యోధులేటికి ఆంధ్రుడా?

సచ్ఛాస్త్రి

కాపుల కష్టాలు

సీ॥ బిందెలతోడఁ బాల్పిండుదుగాని నీ
కంచంబులోనికి గంజినీళ్లె
కొండంత నునుపత్తి పండింతుగాని నీ
కాయంబు మూయంగ గప్పడంబె
పలుపుట్ల వడ్లగాదెల నింతుగాని నీ
క్షుద్బాధ నడఁగింపఁ జొళ్లజావె
కమ్మని శాకముల్గాయింతుగాని నీ
కూరకై కటికి సంబారుపొడుమె

తే. ఏమనివచింతు నీ బాములెల్లఁ దడవి
కడుపుచుమ్మలు వాక్కు నీకథలు విన్న
నిన్ను మఱచిరెదొర లయో! నేఁటికెట్టి
చెట్టనిను ముట్టడించెరా సేద్యగాఁడ.

సీ॥ పెద్దవడ్డీలొడ్డిపీల్చె నీ రక్తంబు
చట్టు అంగుండియ సాహుకారు
లంచంబు నాసించి కించిత్తు నీతిలే
కధికారి నీకూటి కడ్డుతగిలె
బన్నంబెటింగి నీపంట నల్పక్రయం
బిచ్చిబండ్లకు నెత్తెబచ్చుకటికి
దారుణంబగుపన్ను దయమాలి విధియించి
కటకటా! నృపతినీ కడుపుమాడ్చె

తే॥ ఇన్నిరీతుల నీసొమ్ము దిన్నవారె
చూచు చున్నారు నిను గడ్డిపోచవోలె
లేదొకో ధర్మమున్విపై లేశమేని
సరసగుణరత్నహార కర్షక కుమార.

సీ॥ సుక్షేత్రములు దయాశూన్యులై పీడించు
ఋణదాతలకు సమర్పింపవలసె
ఇల్లాలి మెడలోని నల్లపూసయు వెచ్చ
వెట్టి పన్నులపొట్టఁ బెట్టవలసె
కడుపుకక్కుఱితికై గతిలేక పశుకోటి
మెల్లమెల్లన విక్రయింపవలసె
దినవెచ్చమునకునై తెచ్చుబాకీలకై
కొంపతాకట్టులో ముంపవలసె

తే॥ ధరలుపడియె, సేద్యంబు తక్కువాయె
శిస్తుమొండాయె నింకేమిసేయుదోయి
నిర్జనారణ్యమే నీకు నెలవటోయి
కర్షకా! యిదియేఁనాటి కలుషమోయి.

సీ॥ సంఘశక్తి నెఱింగి జనపదంబులనెల్ల
రైతుకూటంబు లేర్పఱుపవయ్య
నీగౌరవమునెంచి నీచేవఁ బాటించి
తలయెత్తి దీనతం దలఁపవయ్య
వెఱపుదవ్వుగఁ జోపిదొరల పజ్జకుఁజేరి
నీగోడునెల్ల విన్పింపవయ్య

నీమేలుగోరి నీనేతలిచ్చు తురాయి
పూదంపవలెఁ దలంబూనవయ్య
తే॥ సాటిదేశాల కాపుల జాడలరసి
నేఁడు నీకర్జమెద్దియో చూడవయ్య
ఉమ్మలిక యెల్లకాలంబు నుండఁబోవు
చింతపడకయ్య! భారత క్షేత్రజీవి.

తుమ్మల సీతారామమూర్తి

మా గోడు

మేమె దున్నాలిగాని
మేమె కొయ్యాలిగాని
అధమాధములమగుచు
అణిగియుంటిమి బాబు.
ఏ బాడీబురదలోనో
ఏవాడి ముండ్లలోనో
పలుకష్టాలు సహించి
పంట పండిస్తాము;
పంటలన్నీ మేము
పండించగలము గాని
కడుపునిండాయింత
కూడైన లేదు బాబు.
సుఖజీవులైనమీ
సుకుమార దేహాలమీద
సన్నవలువలు మేమె
శ్రమకోర్చి అల్లినాము;
శ్రమకోర్చి నేయుటకు
శక్తిచాలును గాని
కట్టుకొనుటకొక్క
గుడ్డయిన లేదు బాబు.
మాయీటి పోటుకే
మాఖడ్గధారకె
రణరంగమున శత్రు
రాజహస్తములూడు;
యుద్ధరంగములందు
యోధానయోధులమె
ఫలముపొందుటయన్న
పనికిమాలినవాళ్లం.

కంభంపాటి సత్యనారాయణ

సమతా ధర్మము

రామరామశ్రీ రామారామా—రామారఘురామ
తక్కెళ్లజగ్గని ధర్మబోధలు—తలపున నిలుపండి
ఆదికాలమున అందరుజనులు—అన్నదమ్ములండీ
నదులు వనంబులు నానామృగములు—నాల్గు సంద్రములు
కొండలు వండలు జలములు పొలములు—కుంటలు సెలయేళ్లు
కాయలు పండ్లు పాడిపంటలు—ఘనమయినా యిండ్లు
అంతరువులా భేదములేక—అందరిసొమ్మండి
కుడువాగట్టా వొకరికిబెట్టా—కొదవే లేదండి
నా నీ భేదములేక లోకము—నడుస్తు వుండేదీ
మనసులోపలా చీకుచింతలు—మందుకైన లేవు
తొత్తుల దొరల భేదములేని—తోడుబంటులండి
అందలమెక్కే మోసేభేదము—లసలే లేవండి ॥రామ॥

ధనికుల పేదల తారతమ్యముల్—తలలు జూపలేదు
అరుకువ ఆకలి బాధలప్పుడు—అంకురించలేదు
ధనమును గొల్చే దుష్టరోజులు—దాపరించలేదు
తిరిపెము కొరకై ధనికుల బీదలు—దేవురించలేదు
కూటికి గుడ్డకు గుడ్డికుంటులు—గోడుజెందలేదు
మాపులు రేపులు మలమలమాడుచు—మాలలెండలేదు
భోగ్యములొక్కట పస్తులొక్కట—పొందియుండలేదు
దొరలు మత్తులై నీచభోగముల—దొర్లుతుండలేదు
పాటుపడడమే పరువుతక్కువను—భ్రాంతిలోపడలేదు ॥రామ॥

కృతయుగమందలి ధర్మములెల్ల—క్రిందుమీదుగాగ
పాపముతోటి కలియుగమంత—పండిపోయెనండి
పాపధర్మములు లోకమంతట పరిసిపోయెనండి
యెక్కడ జూచిన పోటీలండి—యెక్కడ కలవరమె
పరుగిడుకాకులు యిండ్లమీదుగా—పార వెరచునండీ
యెంగిలిచేయు కాకులవైపు—విసరదు యిల్లాలు
ధనికులు బొర్రల నిమురుకొందురు—తలప రొకరిబాగు
చేతులవ్రేళ్లను పనులుముట్టక—చెడి సోమరులయిరి
కాలిమీదనే కాలువేసుకొని—కాలంబుచ్చేరు
లోకమందున చక్రవర్తియె—లోభు డేలుచుండు
లోకములోని ద్రవ్యమంతయు—లోభులపరమయ్యె
అంతానాదే అంతానాదే—అందరు జనులంతా
అంతామనదే యనెడు రోజులు—అంతరించెనండి ॥రామ॥

యెవరోకొందరు అరువుకొందురు—యెల్లద్రవ్యములను
కోటికొక్కరై వున్నారండి—కోటీశ్వరులంటు
కుచేలులందరు అయినారండి—కోట్లకొలదిగాను
కోటీశ్వరులకు పుట్టేబిడ్డలు—కోట్లకు కర్తలట
మనుమలెగాదు మనంతరాలు—మారుహక్కులంట
అరువుజెప్పితే అడ్డగకూలి—పనికి పాతికెంట ॥రామ॥

తక్కెళ్లజగ్గని ధర్మపన్నముల్—దలచి బ్రదుకరండి
భాగ్యవంతులకు బీదలెల్లరు—బానిస లయినారు
పొద్దుగూకులు చాకిరిజేస్తురు—బొక్కెడు కూడికిగా

యెంతజేసినా తృప్తిలేదయా—యజమానులకెల్లా
రోగంరానీ నొప్పిరానీ—నాగాదప్పదయా ॥రామ॥
కూలికి విలువగలదని మీరు—గట్టుతెలుసుకోండి
కూలికిదగిన విలువబుచ్చుకోనే—కూలికి మరిపోండి
నీళ్లకూలికి వొప్పుకోంటిరా—నెరు జెరుప్రకోంద్రు
పనివాండ్రందరు యేకమయితిరా—ప్రపంచమే మీది
ఐకమత్యమే అన్నిపనులకు—ఆధారము నండి
కొట్టావద్దూ తిట్టావద్దూ—కోర్కెలు నెరవేరుగ
అసహాయయోగము తరుణముచూచి—అవలంబించండి
దానికిమిగిలిన మంత్రతంత్రములు—ధరలోలేవండి
శంకలుదక్కి మీరెల్లరు—శపధము జేయండి
సమతాధర్మం ప్రపంచమందున—స్థాపింతురుగాని
రామరామశ్రీ రామారామా—రామారఘురామా.

వున్నవ లక్ష్మీనారాయణ

సంఘం! సంఘం!!

సంఘం సంఘం ధనికులసంఘం జీవితవృద్ధికి దేవుడేదిక్కని
దరిద్రజాతిని తరిమేసంఘం ఆత్మవృద్ధినీ ఆపేసంఘం
స్వలాభమునకై సర్వశక్తులా వేదమెమతమని విప్రుడెబ్రహ్మని
మానవజాతిని మాడ్చేసంఘం కర్మతో మనల కాల్చేసంఘం
నీతిరక్షణని జాతినిదెచ్చి పాడైపోతే ప్రపంచమంతా
దోపిడిచేసే తుచ్ఛపుసంఘం బాగుపడదని పరితపించునా ?

చదలవాడ పిచ్చయ్య (వాహిని)

మాకు వద్దోయ్

౧ చదువుసామివి—నీవు హెచ్చని
చదువుమెరుగవు—నీవు చచ్చని
రంగుమెక్కువ—నీవు పెద్దవి
కులంతక్కువ—నీవు కొద్దని
హెచ్చుతగ్గుల—దొంగకల్పన
చచ్చుసంఘం—యింకమీదను
మాకు వద్దోయ్-మాకువద్దోయ్.

౨ యెండవానల—యెండితడిసీ
పిండినెత్తురు—పంటబెట్టీ
మాపంటనే—తెగదింటుమళ్లీ
నీవు నీగ్రో—నీవు మాలని
నిర్ణయించే—యెక్కు వేలిక ||హెచ్చు||

3 మనిషి మనిషీ—మధ్యనిల్చి
మాయవాదం—మతంకూర్చి
సహజబంధం—సోదరత్వం
నెత్తురొలుక—నరికివేసే|| ||హెచ్చు||

ముద్దుకృష్ణ (జ్వాల)

కూలీల రాజ్యం

కూలీవాళ్ళము మనము, కూలీవాళ్ళము మనము
కూడుగుడ్డా లేక కూలీపోతున్నాము ||కూ||

మేడాలు గట్టేము, మిద్దెలు వేశేము
కూసుండుకైనాను, గుడిసైన లేదండి ||కూ||

మిల్లులు గట్టేము, శెల్లాలునేశేము
భార్యకైనా బాబు బట్టింతలేవండి ||కూ||

శేనూలు దున్నేము శెట్లను నాటేము
గంజినీళ్ళైననూ కరవయ్యె మనకండి ||కూ||

సదువుకోసము పాటశాలాలు కట్టేము
సదువులేకా మనము సవటలై పోయాము ||కూ||

బేంకూలు గింకూలు పెద్దంగ పెట్టే
కూసింతయైనను కూలోడికివ్వారు ||కూ||

సమవ్రాలు గిమవ్రాలు సాలానునేర్చారు
సదువు లేనోళ్లను సంపియేస్తున్నారు ||కూ||

సోషలిజంవచ్చు జోహారు కొట్టాము
జోగుల బోగాలు సూర్ణమైపోతాయి ||కూ||

పనిసేయువాడేను పలముందుకుంటాడు
పాటుపడనివాణ్ని పస్తుంప బెడతాము ||కూ||

శక్తికొలదిపని రక్తిగ పుచ్చూచ్చకు
అవసరమునబట్టి అనుబవ మిస్తాము ||కూ||

పైరూలు పంటాలు పండించువారికే
బూదేవి అంతాను బుక్తమైపోవాలి ||కూ||

కౌలుకిచ్చీబాబు కాల్మీద కాలేసి
కులికేటికామందు కూలిపోవాలండి ||కూ||

ఆస్తిపాస్తులన్ని అందారి వవ్వాలి
అందారు సమముగ అనుబవించొచ్చండి ||కూ||

ఆడోళ్ళకష్టాలు ఆకరై పోవాలి
అన్యాయమూలన్నీ అడుగంటిపోవాలి ||కూ||

జాతిబేదాలన్ని సావాలి, సావాలి
కులము గిలములన్ని గోతిలోపడవాలి ||కూ||

సేతినిండాపని నీతిగాకల్పించి
ఆకలిచిచ్చూను ఆర్పివేస్తామండి ||కూ||

సొంతాములన్నియు సున్నమైపోతేను
మోసాములన్నియు మాసిపోతాయండి ||కూ||

సోషలిజంవచ్చు జోహారుకొట్టాము
జోగులబోగాలు సూర్ణమైపోతాయి ||కూ||

పసిపాపలెచ్చోట పరవళ్లు తొక్కుతు
మురళిగానంబుల మోగించుచుంటారు ||కూ||

కలకంటికోకిల కళలాను యిరజిమ్మ
మురిపెంపుపాటాల గురిపించునెచ్చోట ||కూ||

రైతే రచ్చకుడయ్యి రాజ్యచక్రమునేడ
రయ్యిమంచుతిప్పు రంజిల్లజనమూలు ||కూ||

కూలోడు యేసిన కూర్మిని కులుకూతు
పెళపెళలాడించి బళిబళి యనిపించు ||కూ||

అప్పుడు శాంతము అప్పుడు సౌక్యాము
అచ్చోట ఆనంద మచ్చోట సర్వాము ||కూ||

అమరరాజ్యము అద్ది అనుమాన మిదియేల.
సామ్యవాదము నాకు సామ్యమెచ్చట బాబు ||కూ||

బూలోకమందున ఆలోశనదియేల
ఈరులై తేలండీ యీార సర్గముగొండి ||కూ||

పందలై తేపొండి పరుగూలు పెట్టండి
సమ్మెయె సరియైనసాదనమండోయి కూలోళ్ల రాజ్యాలు
కులుకూతువస్తాయి ||కూ||

యెర్రనిబావుట యెగరాలి యెగరాలి
ఆత్మాలుఅర్పించి ఆదతులివ్వండి ||కూ||

మద్దూరి అన్నపూర్ణయ్య

కర్షకా!

మరఫిరంగులగుండ్లు
మార్మోత లిడుచుండ
పశుబలంబులు ఘోర
ప్రళయ తాండవమాడ
లోకంపుటాకలికిగా కర్షకా!
ఏకాకివై దున్నితి!

పన్ను భారము శిరము
పగుల గొట్టుచునుండ
వెన్ను కంటిన కడుపు
కన్నీరొలుకజేయ
శోకమే లేనట్టుగా కర్షకా!
ఏకాకివై దున్నితి!

కాల మొక్కటిగ కల
కాలముండగ బోదు
కారుచీకటి కడల
హోరుహార కుంభుగా
కాంతిపుంజంబల్ల దేకర్ష కా!
శాంతిసౌఖ్యము నీకగుగా.

ఆచార్య (చిత్రగుప్త.)

కూలీ

కాలదోషముచేత కూల బడినావా?
శూలంపు పోట్లచే స్రుక్కియున్నావా?
కూలిసోదర నీవు
అహరహంబును నీదు హాహారవంబె
విహిత ధర్మప్రభవ వీతిహోత్రంబె
కడుపు మండించునా?
ఆలుబిడ్డలగూడి ఆ తరుచ్ఛాయల
అలయెండవానల కాగనీ గుడిసెల
కాపురం బుందువా?
తల్లిపిల్లలునీవు మిల్లు కేగాలీ
వళ్లు విరచుకపనుల నెల్ల జేయాలీ!
యజమానికొగ్గి యుండాలీ!
వచ్చెకూలీతోడ వంటకము కూర్చాలి
తెచ్చినదానితో దినము గడపాలీ

క. నారాయణరావు

ఆవేదనాగ్ని

ఆవేదనెక్కువై ఆవేశమెక్కువై
వేయినాల్కలతోడ వేగిరము చెప్తాము, ౧

కష్టపడువర్గాన్ని ఇష్టమొచ్చినరీతి
పీడించి పీడించి పీల్చిన రక్తాన్ని
పొట్టనిండాత్రావి పోనపీల్లేవంటు ౨

మేముసంపాదించి మీచేత బెట్టినా
ధనమంత వొకచోట దాచుంచరాదంటు
నిలబెట్టి వీధిలో నీతి చెప్పుతాము. ౩

కూడులే కిందరము కుళ్లి చస్తుంటేను
మస్తుగా తినిమీరు వస్తువులనన్నింటి
దాచుంచుకొన నేడు తావుండదండోయ్ ౪

ఆగదోయ్ యికముందు సాగదోయ్ తంత్రము
కష్టపడువారిదే కాదె హక్కంతాను
సోమరికి అందులో చోటుండరాదంటు
వేయి నాల్కలతోడ వెలిగిచెప్పుతాము ౫

యెదురు వచ్చారంటే యెర్రని అగ్నితో
ఆవేదనెక్కువై ఆవేశమెక్కువై
మాడ్చేసి మసిచేసి మట్టిచేసేస్తాము. ౬

చదలవాడ పిచ్చయ్య.

కూలోడ

లేవోయి లేవోయి కూలోడ
ఏదిభయపడతావు కూలోడ
మేలుకో మేలుకో కూలోడ
మేలుకొని ఎదిరించు కూలోడ.

ఎండలో వానలో
ఏనాటి కానాడు
బండచాకిరిచేసి
బ్రతుకుతావేకాని
దినము నీకూలితో కూలోడ
తిండైనా దొరుకునా కూలోడ.

కర్మమంటావొకరి
ధర్మమంటావు నీ
కడుపుమాడ్చుక దొరల
కడుపు నింపుతావు
కష్టమంతా నీది కూలోడ
కలిగినోళ్ళది సుఖము కూలోడ.

పండినా ఎండినా
భయమేమిలేకుండ
దండిగా నీదొరకు
ధనధాన్యము జేర్చి
పనిలేనిచో నీవు కూలోడ
పస్తేపడుండాలి కూలోడ.

దొరలు నీచాకిరిని
దోచుకొని తింటూంటె
తిరగబడి నీవెపుడు
తిప్పలెడతావో యని

కర్మమని చెపుతారు కూలోడ
కంగారు పెడతారు కూలోడ.

చీనిచీనాంబరాల్
చిత్రముగ నేస్తావు
వాటినన్నిటి దొరల
వశము చేసేనీవు

జానడైనా లేక కూలోడ
చలిలోనె చస్తావు కూలోడ.

రాయిలా గున్నపుడు
హాయిగా చేయించి
నీగడ్డరక్తాన్ని
నిలువునా పీల్చేసి

డీలుపడి పోగానే కూలోడ
దగ్గరకి రానీరు కూలోడ.

ధనవంతులనియేటి
పేదవాళ్లనియేటి
"బేదాలు" రెండేను
స్థిరముగా నున్నవీ

ఒకదాని కొకటికి కూలోడ
ఎప్పుడూ "పెడమొఖమె" కూలోడ.

నాగేశ్వరరావు, లింగయ్య.

మే లు కో

మేలుకో మేలుకో కూలోడ
మేలుకొని ఎదిరించు కూలోడ.

నిలువెత్తు చక్రాల
జలతరించే బళ్లు
వేలకొలదీ మైళ్లు
వేగపరుగిడు బళ్లు
చీల్చుకొని గాలిలో
ఎగిరిపోయేబళ్లు
పోల్చుకొని నీళ్లలో
మునిగిపోయే బళ్లు
ఏడచేశావోయి కూలోడ
ఎట్లచేశావోయి కూలోడ
ఎంతకష్టించావు కూలోడ.

చిలిపి చిలిపీబళ్లు
చేసావు గానీ
ఎన్నడైనా నీవు
ఎక్కితిరిగావా

నీకష్టమెటుబోయె కూలోడ
నీసౌఖ్యమేమాయె కూలోడ.
పెద్దపెద్దలమంటు
దొంగలంతాను
దోచితింటున్నారు కూలోడ
ఎఱుగకుంటున్నావు కూలోడ.
ఇప్పుడైనా నీవు
ఎదిరించకుంటే
నీనెత్రు త్రాగేసి
నిన్ను మింగేస్తారు
ఉక్కుముక్కలవంచు
నీదు సమ్మెటపెట్టు
వంచలేదా! వీరి
వంచనమ్ములను
లేవోయి లేవోయి కూలోడ
ఏలభయపడతావు కూలోడ.
ప్రకృతినంతా చేత
బట్టినా నంటావు
నాజూకుగాదాన్ని
నడుపుతానంటావు
ఎవరికోసరమోయి కూలోడ
నీకుకానిదియేల కూలోడ.

ప్రయాగ కోదండరామశాస్త్రి.

అన్యాయ కాలము

అన్యాయకాలంబు, దాపురించిందిపుడు, అందరము
మేలుకోవాలండి

మాన్యాలు భోగాలు, మనుజులందరికబ్బు మార్గాలు
వెతకాలి రారండి ॥అ॥

ఏటిపాడుగునదున్ని ఎరువేసి నీరెట్టి నూర్చి
పండించేది మనవంతా

గోలుసేయుచు బూతుకూతలనుకూసి
తలకొట్టికొనిపోవు టెంకొకరొంతా

పొగలలో మరలలో పొగిలి పొగిలి సరకు
పుట్టించియిచ్చేది మనవంతా?

తొగరువా తెగసాగసు తొయ్యాలులతో కులికి
విరగబడుచుండు టెంకొకరొంతా?

కూలిచాలక కడుపుమాడుతూ గుహాలలో
కుందుతూకుళ్లడము మనవంతా?

గాలిమేడలలోను కమ్మతావులలోను
గర్వముగ భోగమింకొకరొంతా? ॥అ॥

గరిమెళ్ల సత్యనారాయణ, (చిత్రగుప్త)

కార్మిక కర్షకులకు మేల్కొల్పు

రావెరావె నల్లతుమ్మెదా? ఇంత రావేల జేసేవు తుమ్మెదా?
నీవాడ నొరులున్నారు తుమ్మెదా! వచ్చివారిపో(ద్రోలవే ||తు||
మోటుతుమ్మెదలొచ్చి తుమ్మెదా! నీదుతోటలోబడ్డాయి||తు||
నీతోటెల్లజెడిపోయె తుమ్మెదా! ఇంక తొందరగమేల్కొనె||
కొమ్మజెరచెనే తుమ్మెదా! పూరెమ్మలా విరచెనే ||తు||
అందచందములేని ఆతోటయెందుకే పొందుగా వారిని పొమ్మని
తరుమవే ||తు||

జగతిలోనీపేరుతుమ్మెదా! దాస్యజాతిగా నెంచిరే తుమ్మెదా||
జగతికంతకుమున్ను తుమ్మెదా! నీవె చెప్పితి విజ్ఞానము ||తు||
నీపాటమరచితివే తుమ్మెదా! ఇపుడు నీమాటమరచితివే ||తు||
పరులపాటలుపాడి, పరులకుచెయిజాచి, పరులభావముదేత,
పర్మమును మరచితివె|| రావెరావె|
పాపపుకాలముబడిపోయె ఇంక నీదాపుజేరినాడు దైవాంశ
భూతుడు|| రావెరావె||
లేపవేమీవారి తుమ్మెదా! మత్తు బాపవేమీవారి తుమ్మెదా||

నె. వెం. రామానాయుడు (శంకము)

కార్మిక నాయకుని విలాపము

౧ వుండానిల్లా-పండానేలా-వండాపొయ్యా-దండానుయ్యా
అండలేకా-మాలాలెండేరు-ఓ గాంధిదేవా-దండ
నుండా వనుకుండేరు.

౨ చేతామంటె-కూలీలేదు-పోదామంటే-నాలీలేదు
బిచ్చమంటె-మాలీగాదురా-ఓ సంగాదేవా!
దేవుడికే జాలీలేదురా॥

3 తినబోతే-మెతుకేసున్నా-కట్టపోతే-గుడ్డేసున్నా
తాగబోతే-నీళ్లేమన్నారా-ఓ లోకసంగా;
పీల్చపోతే-గాలేసున్నారా!

౪ ఇంటావంటా-పెంటాగబ్బా-చుట్టు గుడిసెలన్ని మబ్బా
బయటపోతే-మాకేదొబ్బురా-ఓ నిస్సంగా నీకు
సంగరక్షబిరుద మబ్బురా!

౫ ఆసామీలా-చరణాకోలా-పోలీసులా-పోటూచాలా
యింతకంటే-జై లేమేలారా-ఓగురునాథా-మాజీవనమే
మాంకేగోలరా!

౬ వెతలామరపా-దిక్కేసారా-పోలీసులాచేతా-చెహరా
రాత్రి-పగలూ-మాకే పహారారా-ఓ గురురాయా
దుఃఖము నెడదోయరా!

2 మొక్కబోతే-గుళ్లేలేవు-మొక్కబోతే-బళ్ళేరావు
కుదువ పూటకూళ్ళేలేవురా-ఓజ్ఞానాసంగా-చదువ
నైనా-బళ్లేలేవురా!

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ

ఆ క లి

ఆకలి! ఆకలి!! మండే ఆకలి!
నరములన్నిటిని నమలే ఆకలి!

నీతినియమముల జాతిభేదముల
పాటించొద్దనే బండ ఆకలి!

మానవత్వమును మరిపించేసి
దోపిడికోరకై తోలేఆకలి!

కాళరాత్రిలో కాలన్నిటినీ
గాలింపించే కటికయాకలి

అభిమానాన్ని ఆశయాలనీ
సహనశక్తినీ చంపేఆకలి!

ప్రపంచమంతా భ్రమరూపంబని
పిలపించేయా వెర్రియాకలి

నిరాశతోడ వైరాగ్యాన్నీ
కలిగిస్తుందీ కాలేయాకలి.

చదలవాడ పిచ్చయ్య (వాహిని)

అబ్ధివంటి గభీరత

౧ సమరస మయములందు పితరుల
క్షాత్ర తేజము నిలువబెట్టుము
శాంతిదినముల సేద్యమున దే
శమ్ము కాపాడు

౨ బ్రహ్మనాయడు తిమ్మనాయడు
పాపరాయడు వేమరెడ్డియు
పేరురమ్మున నీకు చిలికిరి
వీరగంధమ్ము

3 రక్తతిలకము నొసటదిద్దిరి
భక్తిమెయినీ తల్లి ఋణమును
రక్తశోణిత తీర్పరా.

౪ కొండవీడును వీరబొబ్బిలి
గండికోటయు వీరపల్నాడ్
పోతుగడ్డయు జీవగర్రలు
పోమ్ము కెపుడు.

౫ చేతబట్టి హాలాయుధము ప్రా
చీన తేజము బావుటాగా
గాదె బోయువు శుభ్రయశమును
కార్య శూరుడవై.

౬ అశనిపాతని సాహసము ఆ
కాశమండలి అకలు షత్వము

అబ్ధివంటి గభీరతయు నీ
కమరె హాలికుడా !

శ్రీ ఒజ్జు పార్థసారథి (పల్లెపట్టు)

పైవారి యూడిగం మానవే?

మిన్నుమన్నెరుగక మీదుకిందెరుగక మెలగెద వేటికే ॥చి॥
ఎన్నాళ్లు బ్రతికినా యేమిసామ్రాజ్యమే కొన్నాళ్లకైగా
రామచిలుకా॥

నీతోటపండ్లయిన నీకు దొరకకపోయె నీకెంతగర్వమే ॥చి॥
నీతోటివారెల్ల నీచెనూయెను బ్రతుకు నిన్నెవ్వరెంతురే ॥చి॥
పరులపంచకుబోయి ఫలములనుఆసింప పనియేమిగలిగెనే ॥చి॥
పరులు నీతోటలోబడి కొల్లకొట్టంగ పలుకవేమే రామ ॥చి॥
వాకట్టుగట్టి నీవైభవము హరియింప వారి నమ్మెదవేల ॥చి॥
ఈకలన్నియువొలిచి మెగురమనుచున్నారు యెట్టులెగిరెదవో!
రామచిలుకా॥

కండ్లల్లో దుమ్మెసి కాయలన్నియుకోసి కడుపుమాడ్చిరి నిన్ను
నీతోటకాలార నిన్ను దిరుగగనీక నీకాళ్లు విఱిచిరే ॥చి॥
నీతల్లిసొత్తంచు నేలనేమురిసేవు నీనోట మట్టిగా ॥చి॥
ఇనుపకమ్మలమధ్య యిఱికించినిను గాంచి ఇకిలించుచున్నారు॥
కటకటా నీనమ్మకంబెక చాలించి కదుపవే మీవారి ॥చి॥

నె. వెం. రామానాయుడు.

రైతుదండు ప్రబోధము

కర్షకులారా ! రండురండిక నిరాదరులను కామింక మీదటను॥

౧ బాధలసహించి భావములడంచి
సడలిబడలి వెడగులబలె నుంటిమి
భాగ్యమువారిది బాధలుమనవని
తలంచుటలు తరితరములవారికే! ॥కర్ష॥

౨ మననిటులడంచి మనపై దిరుగుచు
కట్టడిచేయగ వారు పితరులా!
సంపన్నులు బహుశక్తిమంతులట
ఎవ్వరిభాగ్యము ? ఎట్టులవీరిది ? ॥కర్ష॥

3 మన దేభాగ్యము మనమేకర్తలు
మదించికడింది మగటిమిజూపగ
వీరులువీరా వైరులుమనమా ?
లెండులెండికను భీరులుగాకుడు ॥కర్ష॥

౪ మనమందర మొక్కటియై నిలచిన
ఎవ్వరితరమా మనలనాపగను
స్వతంత్రమనునది జన్మహక్కుగా
బానచెంద యీదినమే సుదినము. ॥కర్ష॥

౫ సత్వరంబుగా రైతురాజ్యమును
స్థాపింతము మన హిందుదేశమున
రైతురాజ్యమను రమణీమణినే
సేవించుట బహు శ్రేయోదాయము. ॥కర్ష॥

పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి

పే దో డా

ఏనాటికానాడు
పొట్టచేపట్టుకొని
పట్టెడన్నామంచు
పరులనాశించేవు

ఎట్టిగతి పట్టెరా—పేదోడా !!!
ఎట్టిస్థితినుంటిరా—పేదోడా !!!

పగలురాతులనక
పాటడిన.... ..
పట్టెడన్నములేక
పక్షిలాతిరిగేవు॥ ఎట్టి॥ ౧
ఆలుబిడ్డాలంత
కూడుగుడ్డాలేక
కూలిపోతుంటేను
దారితెన్నూలేక
దేవులాడేవు॥ ఎట్టి॥ ౩
కష్టపడ్డాగాని
కడుపు నిండదాయె
కలకాల మీరీతి
గడచునా-నీకు ? ఎట్టి॥ ౪
ఏచెట్టునీడనో
ఏదారిప్రక్కనో
ఎండనక వాననక
మొండిగా నుండేవు॥ ఎట్టి॥ ౫
గొప్పోళ్లు నలుగురూ
గోటుగా పోతూను
నినుజూసి జాలైన
పొందరదేమోగాని ! ఎట్టి॥ ౬
కర్మమంటావా !
ధర్మమంటావా !
కడుపుమాడేటి
కర్మమేమోయి ! ఎట్టి॥ ౭
పండినా పంటంత
భయమేమి లేకుండ
దండిగా నీదొరలు
దోచుకొన చూచేరు॥ ఎట్టి॥ ౮
నివులేనిదె...
నిల్వలేని దొరలు
నీమేలు కోరక
నిన్ను పశువంటారు ! ఎట్టి॥ ౯
ఎక్కడ ఏనాడు
ఏలోటురాకుండ
చక్కగా నీదొరను
సౌఖ్యపెట్టేనీకు॥ ఎట్టి॥ ౧౦

కొండేపూడి వెంకటచలపతిరావు.

రైతురాజ్యం

౧ రాజ్యాధికారంబు రైతువశము చేయ
నడుము గట్టిమీరు నడచిరండోయి
రణరంగమున కేగి రక్తపాతము లేక
రైతుహక్కులనెల్ల రయమున సాధించి॥ రా॥

౨ భూతలస్వర్గంబు రైతురాజ్యమటంచు
ఆబాలగోపాల మందరూ మురియంగ
సత్వరంబుగ 'మీకు' సర్వాధికారముల్
సమకూర్చియిత్తుము సకలజనము మెచ్చ॥ రా॥

3 ఆకలీబాధలకు ఆలవాలముగాని,
కట్టుగుడ్డాలాకు కఱవు లేనట్టి
రామరాజ్యముబోలు రైతురాజ్యంబిలను
రంగరాయలచేత రాగముతో నిర్మించి॥ రా॥

౪ హెచ్చుతగ్గూల భేదమూ లేక
రైతులు రాజులు కలసిమెలసీ తిరుగ
భాగ్యాలు భోగ్యాలు భారతీయులకెల్ల
పక్షపాతము లేక పంచిపెట్టూనట్టి॥ రా॥

౫ రైతురాజ్యములోన రంగుభేదమె లేదు
సమకూరునెల్లరకు సర్వసౌఖ్యములు
రైతులకు మించినా రాజులే లేరు
రైతురాజ్యముబోలు రాజ్యమే లేదు॥ రా॥

"నాగరాజు"

భూదేవి, మన భూదేవి

పేదసాదల భేదములేక
పాడిపంటల ప్రేమతోనొసగి
పిన్నపాపల బ్రోచెడు తల్లి॥ భూదేవి॥

పాపపుణ్యముల భారంబనకను
సర్వజనులను సమతాదృష్టితో
కన్నతల్లివలె కాచెడు దేవి॥ భూదేవి॥

కష్టపడినను కడుపునిండకా
కర్షకులెల్లరు క్షోభింపంగ
సౌఖ్యముకల్గునె సాకెడుతల్లికి॥ భూదేవి॥

ఇదినీ దదినాదని
చెట్టుపుట్టల చెరువుచేనుల
పంచుకొనుటకై పోకలాడెడి
తుచ్ఛులనెల్ల తుదిముట్టింపదె॥ భూదేవి॥

హక్కుభుక్తములు సర్వముమావని
పాడిపంటలకు ప్రభువులు మేమని
కష్టపడుటయే కర్షకవిధియని
సౌఖ్యముమరిగి సోమరులైన
ధనికదాసుల దగ్ధముచేయదే॥ భూదేవి॥

సిరిసంపదలకు పెట్టిపుట్టితని
సౌఖ్యజీవనమె (తన) జన్మహక్కని

పరులందరు తన బానిసలంచును
పేదలందరిని పీల్చివేసెడి
భోగలాలసుని భగ్నముసేయదే॥ భూదేవి॥

కష్టజీవుల కడుపులగొట్టి
కార్మికులెల్లర కాల్చివేసియు
రాక్షసత్వమున రాజ్యము లేలెడి
క్రూరమానసుల నణచివేయక
నిదురించునె మన॥ భూదేవి॥

పాపంబిటుల పెరిగిపోవగా
దేశమంతయు దుష్టులమయమవ
గర్భమునంతా బ్రద్దలుచేసుకు
మానవాధముల మ్రింగివేయకను
మౌఢ్యంకలిగి మెదలకుండునే॥ భూదేవి॥

దప్పికబాధకు తాళలేకనూ
పాండవులడవిలో పరితపింపగా
దాహామునొసగి ధన్యతగాంచెను॥ భూదేవి॥

భర్తదూషణాల భరింపజాలని
అమాయకియా జానకిదేవిని
కడుపుననిడుకొని కావగలేదా॥ భూదేవి॥

"నాగరాజు"

జయ్ శంకరా యనిరండీ

౧ యికనైనా మేలుకొండీ-మనకిదే సుదినమురండీ
"జై శంకరా" యని రండీ-జన్మహక్కులను గోరండీ!

౨ హా, యెండవానలకోర్చి-యేడాది కష్టముజేసి
ఫలమంత పరులసొమ్ము-తిన మనకు నోటదుమ్ము

౩ చేయుదమంటె కూలి - పోవుదమంటె నాలి
యేమిలేవూ రెండూదప్ప - మానుకుంటే చేతచిప్ప.

౪ ఏదానికైన మనము - లేకున్న జరుగదు నిజము
మనసేవ మానుకొన్న — దేశానికన్నము సున్న.

౫ మానవజన్మమెత్తి — హీనులమై మనమిట్టి
బానిసము చేయరాదు — మనకేమి కరువుకాదు
హక్కుకై మనప్రాణం — విడిచినలేదు దోషం
మనహక్కుకై యీప్రాణం. *

[శ్రీ కుసుమ ధర్మన్నగారి "నల్లదొరతనము"]

---

* శ్రీ ధర్మన్నగారి ప్రబోధము హరిజనులకేగాక, కాయకష్టమొనర్చువారికి, జమీందారులు, ధనికులు, అధికారుల క్రింద యూడిగము చేయుచున్న కార్మిక కర్షకులెల్లరికి అగత్యమే. రైతులు కార్మికులను సంతృప్తిపరచిననే వారి సహకారము పొందగలరని శ్రీ ధర్మన్నగారి వాదము.

విప్లవం!

రావా సోదర రణరంగానికి
రగులుటలేదా? బాగులుటలేదా?
నీ సత్వం!
ఉబుకుటలేదా? ఉరుకుటలేదా?
నీ శౌర్యం!
రంగుజాతులని
కర్మజాతులని
కార్మికజాతని
జాతికి జాతికి జగడములున్నాయ్—
గిరగిర తిరిగే సుడిగుండాల్లో
గిరిలోయల్లో గెంటి చంపుదాం! ॥రావా॥

మానములేదా? హీనుడవీవా?
శౌర్యములేదా? చవటవునీవా?
మాలమాదిగని
మలినపు కులమని
అంటనికులమని
కులముకు కులముకు భేదములున్నాయ్!
భగభగమండే మంటలో బెట్టి
బయళ్ల మధ్య భస్మం చేద్దాం! ॥రావా॥

హృదయములేదా? బుధుడవుకావా?
జ్ఞానములేదా? జీవుడకావా?

ఆర్యులమతమని
ఆంగ్లుల మతమని
మతమేలేదని
మతముకు మతముకు
మరి షికీకూడా
సంకుచితాల్ బహు వెలిశాయి.
భగభగ పొంగే వేడియావిరిలో
యెడారిమధ్యను యెగిరేద్దాం ॥రావా॥
మానవజాతని మహి నొకటేయను
మాతృదేశపు మాన్యులచరితల్
మెరిపింపూ,
జగములూ వలపింపక్.
తల్లిబిడ్డలే దరిద్రులైనా
తోడిసోదరుల దూరెడిపాపము
తలపింపూ,
మనములు పులకింపక్
ఒకటేదైవం
ఒకటేమతమని
సంకుచితాలకు స్థానమే లేదని
తెలియింపూ,
ప్రేమకు తలవంపక్
భారతమాతకు జాయ్ జాయ్ జాయ్!

"హరి" (చిత్రగుప్త)

కర్షక రాజ్యం

కర్షకులారా లెండి మన కాంగ్రెసునకు పదండి!
సంఘర్షణ చేయండి మన స్వాతంత్ర్యము చాటండీ॥ కర్ష॥
పండించుట మనమైతే బాగా పండెడినె పుడమియైతే ఈ
దళారి జమీనుదార్ల పెద్దతనమది మనకేల యేలా॥ కర్ష॥
అందరమొకటవదామోయి దీర్ఘయాత్రలెన్నొ చేదామోయి ఏ
మందులమాటవినొద్దోయి రాజ్యం మనదనవాలీ ప్రొద్దోయి॥

గరిమెళ్ళ సత్యనారాయణ (వాహిని)

రైతు రక్షణ

దినమెల్ల కష్టించి పనిచేసి పడసిన
కడుపునిండని పట్టె గంజితోడ
వెలుగుగాలియుజొర వీలులేనంతటి
యిరుకుగల్గిన చీకు టిండ్లతోడ
మాసిపేలికలయి మదికేవపుట్టించు
మొలకు చాలనిగుడ్డ ముక్కతోడ
మడ్డిమొటజెళ్ళతో మడతలై వెన్నంటు
కడుపులతో గుంట కళ్లతోడ
అనుభవింప యవమానములతోడ
చావుబ్రతుకుగాని జీవనంబు
గడుపుచున్నవారు కటకటా! పాటక
ప్రజలనాదుకోరె! భ్రాతలార!

మం॥ వెంకటశర్మ.

కర్షకుడు

ఉ॥ హాలికచక్రవర్తి! వదనాంబుజముల్ ముకుళించెదేల? కౌ
ద్దాలిక సార్వభౌమ! కనుదమ్ములు కార్మొగులయ్యెనేల? దు
ష్కాలము చెల్లెపో శ్రమిక కర్షక సంతతికిన్ నిజమ్ముగా
మేలుదినంబులల్లవె సమీపముగా జనుదెంచె గాంచుమన్నా.

క॥ కొడవలి నాగలిచే మను
గడ గడపెడి కూలివాడు కర్షకజనుడుల్
పుడమీ జనసంతతికిన్
కడుపారగ నన్నమొసగు ఘనదాతలునూ.

రైతు రాజ్యరధము

ఆ రథమందు దీప్తమయమై కనుపట్టె
నిజప్రభావ దుర్వార పవిత్రమూర్తి
కనుపండువుసేయుచు ధర్మజీవనాకారమొ
శాంతిబింబమొ యకల్మష సత్యనికేతనంబొ,
సంసారఫల స్వరూపమొ ప్రజాహృదయంబొ
యనన్ వెలుంగుచున్

ఒకచేతన్ రుధిరంపు బాత్రమును
వేరొక్కంట బీయూష పాత్రికయుంగైకొని
సభ్యతామిషమునన్ దేశంబునందెల్ల నింతకు
ధర్మంబులుగాక నెన్నబడు నన్యాయంబు
లీనాటితో వికలంబైచనుగాక యంచు
గరుణావేశమ్ము దీపింపగన్

పచ్చినెత్తురు నమృతంపుఁ బాత్రఁ బోసి
దివ్యదుగ్ధంబుగామార్చె దేవిమహిమ
హాలహాలగర్భమందైన నమృతరసము
సంభవించు నటంచిలజాటనేమొ!

నిలువదు స్యందనంబు ధరణీపతిపాలన
దండభీతిచే నిలువదనాథ భాష్పములు
నిల్చిన పల్లపునేల మోసగింపులమఱపించు
క్రించు దనపుంజతురాత్ముల కాగబో
దనర్గళ జనమొప్పనేగెడిని గన్నులకుం
గనరాని చోటికిన్

పూర్వసింహాసనంబులు ప్రోజ్వలంపు
మణిమయ కిరీటముల భోగమందిరములు
చక్రసంఘర్షణంబున జదిసిపోయె
యవియియివియనంగరాక రూపఱెడునేడు

లేవు దివ్యతురంగముల్ లేవుకరులు
ప్రజలె యాత్తేరు మోకులడిబట్టువారు
వాయుజవమున దారకాధ్వముననేగు
నంతరాయశతంబు గలనై నదాటి
తేరుజాడల నెత్తురు పాటిపాటి
బంగరుంబంట బండించె బక్కనేల
జక్రనేములు దాకిన స్థలములెల్ల
సస్యలక్ష్మికిఁ గళ్యాణశాలలయ్యె.

—రామిరెడ్డి.

మా గాం ధి!

కొల్లాయి గట్టితేనేమిూ మాగాంధి "మాలడై మెట్టితే"
నేమిూ?

వెన్నపూసామనసు కన్నతల్లిప్రేమ పండంటిమోముపై
బ్రహ్మతేజస్సు

నాల్గుపరకలపిలక నాట్యమాడేపిలక నాలుగువేదాల
నాణ్యమెరిగిన పిలక

బోసినోర్విప్పితే ముత్యాల తొలకరే చిఱునవ్వునవ్వితే
వరహాలవర్షమే

చకచకనడిస్తేను జగతికంపించేను పలుకు పలికితేను
బ్రహ్మవాక్కేను ॥కొల్లాయి॥

బసవరాజు అప్పారావు.

జ య భే రి

జయభేరిమ్రోగింది ఓ తెలుగురైతా
జయగేయములపాడ సాగిరమ్మింకా ॥జయ॥
రైతుకొంపదీయ రాజులంతాగూడి
ఆలోచనలుచేస్తే యణచివేశానని ॥జయ॥
కర్షకులుగెల్చారు కదనరంగమునందు
భరతవిద్వేషులు పారిపోయారంచు ॥జయ॥
పువ్వులదండలువేసి పూజాద్రవ్యాన్తో
మంగళాగానంబు మననంబుజేయంగ ॥జయ॥
విశ్వరూపముమాది విశ్వభావనమాది
విశ్వలక్ష్మిమాది విజయంబుమాదని ॥జయ॥

శెట్టిపల్లి వెంకటరత్నం (వాహిని)

జమీందారీ రైతులబాధలు

శ్రీరామా రామా రామో రామా రామా
హరిరామా రాము రామ మోధ్యారామా 1

ఎస్టేటురైతుకిక నేముందిరా బాబూ
కష్టాలలోపలనె నష్టాలుగలిగె 2

ఇష్టమొస్తేపన్ను హెచ్చించుతారండి
కష్టమైనాబెట్టి కక్కుమంటారు 3

హెచ్చుచేసిన పన్ను యేనాడు తగ్గదిక
వచ్చుబడియాజించు వారులేరండి 4

పంటనష్టంయెంచి పన్నాపుచేస్తారా?
కంటనీళ్లనుబెట్టితే కనికరిస్తారా? 5

ఒక్కొక్కయెస్టేటు దొక్కొక్కదారండి
ఒక్కరైతునకున్న బాట, గోదారి 6

ఎండేది పండేది ఎవరుచూస్తాడండి
ఉండేదితెమ్మంటూ ఊదరెడతారు 7

వానలున్నాయంటే వరిచేనుపంటండి
వానలే ఎగబెట్టితే పండించుటెట్లు? 8

ఏటినీరొస్తేనే ఎవడికైనాబువ్వ
ఏటిపొర్లేనపుడు ఎందులకురవ్వ 9

కాలువకుగట్టయినా కనుపించదొకచోట
కాలువకుగట్టుంటే నీళ్లుండబోవు 10

పండితే ఎస్టేటూ పన్నిచ్చుకోవచ్చు
ఎండితే ఇవ్వడము ఏలాగు బాబూ? 11

పండిందనేమనము భావించుకొందాము
పండితేఆపైన బాధలెన్నండి 12

కరణమొస్తాడండి, మునసబొస్తాడండి
తరువాతఎస్టేటు తగవు ఉద్యోగి 13

మామూలులు సముదారు మరితానేగారండి
యీపాలువెనుకటిది ఇవ్వమంటారు 14

మామూళ్లతోరైతు మట్టుమైపోతాడు
ఏమంటేయేముంది ఎవడువింటాడు 15

పచ్చగడ్డిమోపు పంపమని ఒకడంటే
పచ్చగుంటేమీకు నచ్చమనిఒకడు 16

ఎండుగడ్డికొరకు ఏడ్చునింకొకడండీ
దండుగెన్నకధాన్యం దండుకొంటాకొకడు 17

అడవులకు పశువెళ్లితే అ[illegible] ఒకతంటా
అడిగిందిలేదంటే అంటుకోతం 18

పెద్దవుద్యోగులకు పెదపెద్దమామూళ్లు
పెద్దమ్మయేవార్ని పెంచుకుందేమో 19

మామూలుకడచిన్న మాటపట్టింపొస్తే
ఏమన్నఅధికార్ణ్ణి యిబ్బందిఘోరం 20

పిలవవోయ్ రైతునని పిలిపించుతారండి
నిలువుకాళ్ళమీద నిలువబెట్టుతారు 21

ఇంటికిబోనీరు రెంటికిని బోనీరు
కంటితోచూడరిక కరుణించుటెట్లు? 22

పోతాను బాబంటే పొగరుబోదంటారు
చూతామనీవుంటే చూడబోరండి 23

ఆలించి రైతుమొర లాలించువాడెవడు
మేలించి రైతులను పాలించునెవడు 24

ఇవ్వకుంటేచిక్కు ఇచ్చితేయిబ్బంది
రవ్వరిట్టహెచ్చి రైతు చెడినాడు 25

గుల్లగుట్రాఅమ్మి కొంతపన్నిస్తే
ఇల్లుతనఖాబెట్టి ఇరసాలగటితే 26

పెండ్లిపేరంటాలు ప్రేతకర్మలువస్తే
ఒళ్లుకళ్లూకూడ చల్లబడిపోతే 27

అప్పునిచ్చినవాళ్ల దాపైన బాధండి
అప్పుడప్పుడు చుట్టా లందరిదిబాధ 28

అంతులేనిబాధ లావరించుకుపోతే
చింతలకు పుంతలగు జీవితాలింక 29

ఎన్నాళ్లుయీబాధ యెస్టేట్లతోమనకు
ఉన్నశక్తిచూపి ఊపిచూద్దాము 30

ధర్మవీరుడు

దేశమంతయు నెప్పుడు కర్షకా! నిన్నె నమ్ముకొనియున్నది కర్షకా!
ధర్మవీరుడవు కర్షకా! మానవ ధర్మంబె ధనమోయి కర్షకా!
ఉత్సాహమే లేక కర్షకా! ప్రజలు శవముల్లుపడియున్నారు కర్షకా!
ధైర్యంబు దాల్పుమోయి కర్షకా! రోజులీలాగె యుండునా కర్షకా!
లేవోయి, లేవోయి, కర్షకా! లేచి నీశక్తి గన్పరవు కర్షకా!

'గణపతి'

మేలుకొలుపు పాట

మేలుకొనుమీ కాపుబిడ్డా
మేలుకొనుమీ రైతుబిడ్డా
మేలుకొనుము ప్రభాతమాయెనీ
మేలుకొనుమయ్యా వత్సా! మేలు॥
అల్లదే తొలికోడి కూసెను
పిల్లకోడెలు పిలుచుచుండెను
మెల్లమెల్లగ జీవకోటికి
మెలకువయు గలిగెన్, వత్సా! మేలు॥
రైతు లేనిచో రాజ్యలక్ష్మికి
శోభ లేదను సూక్తి నెఱిగియు
మాతృదేవికి మహిమ దెలుపగ
మసల జనుమయ్యా! వత్సా! మేలు॥

కాజ రాధాకృష్ణశాస్త్రి

కర్షకావళి యేకమైతే?

కర్షకావళి యేకమైతే, కూటికేమీ తరుగురా
కూలిలందరు యేకమైతే, కూటికేమీ తరుగురా
కర్షకావళిలోన బలమీ, కాలమందున నుండెరా
కూలివాండ్లలోన బలమీ, కాలమందున నుండెరా
కర్షకులమైనట్టి మనకూ, కులములెందుకు తెలుపరా
కూలివాండ్లమైన మనకూ, కులములెందుకు తెలుపరా
కర్షకులమైనట్టి మనమూ, కలసియుందము సోదరా
కూలివాండ్లమైన మనమూ కూడియుందము సోదరా

అన్నా కర్షకులేకము కావలెరా
అన్నా కూలిలేకము కావలెరా

ఎండవానల కోర్చిమనమూ కండలను కరగించియూ
దండిగా రకరకములైన, ధాన్యముల పండిస్తిమీ
పండిన పంటంతసోమరి, పోతులకు దెచ్చిస్తిమి
తిండిలేకను చెట్టుగుట్టలు, తిరుగుతూ మనముంటిమీ ॥అన్నా॥

కష్టపడి యీమేడలన్నీ, కట్టినది మనమేకదా
కష్టపడి యీఫ్యాక్టరీలు, కట్టి వారలకిస్తిమీ
కష్టజీవులమైన మనకూ, గుడిసెలే గతియాయెరా
కష్టపడి పనిచేయుచున్నను, కడుపునిండుటలేదురా ॥అన్నా॥

ధనముధాన్యము తరుగనంతా, దేశమందున నుండెరా
తినుటకున్నప్పటికి దానికి, దూరమై పోయాముర

ధనికులే యీ సంపదంతయు, అనుభవించుట యేలరా
తినుటకన్నము లేని మనకూ, దానిలో హక్కుందిరా
సమ్మెతో స్వాతంత్ర్యరాజ్యము, స్థాపనము చేయొచ్చురా

స్వాతంత్ర్య సమరము

స్వాతంత్ర్య సమరము
సాగించుదాము
స్వాతంత్ర్య విజయంబు
సమకూరు నందాక

స్వాతంత్ర్య సమరంబు
చాలింపబోము
సామ్రాజ్య వాదంబు
సమసి పొయ్యేదాక—

మాయ ఎస్సెంబ్లీల
మహిమంబులో జక్కి—
మన గమ్యమును
మరువబోకండీ;
పేద కార్మికకోటి
బీద కర్షకజనులు
కొదువ యెందున్ లేక
పొదలెడు నందాక ॥సా॥

సామ్యవాద ప్రభలు
జగతి అంతటనిండి
శాంతి సౌఖ్యాలవని
సాగెడు నందాక
సాగించుడీ మీరు
స్వాతంత్ర్య సమరంబు
స్వాతంత్ర్య విజయంబు
సమకూరు నందాక
చాలింప బోమోయి
స్వాతంత్ర్య సమరంబు.

క. నారాయణరావు (చిత్రగుప్త)

ధనికుడా!

ఉ॥ తొల్లిటినుండి నల్పితివి దుండగకృత్యము లెన్నో? నేటితో
చెల్లెను; నీ ధనాఢ్యతకు జేటుదినంబులు దాపురించె; నీ
యుల్లము చిక్కబట్టుకొను మోరి! కృషీవలులింతకాలముం
జెల్లెయొ చెల్లకో తమకు చేసినద్రోహము సైచినారిలన్॥

ఉ॥ యతలపేరు గొప్పలను, తంత్రముల వైభవసంపదాదులన్
చేతమునందలంచుక విశేషదురాగ్రహవృత్తి బూనినన్
తాతలనాటి రీతి మదితల్లడమందగ కంపమొందుచున్
భీతిలువారు లేరు; మరివేగమె పీకుము నీ ధనాంధతన్॥

క॥ సమతా, స్వతంత్రతా
సత్యములే పూర్ణస్వరాజ్య హర్మ్యంబునకున్
క్రమమైన పునాదులు నూ
శ్రమజీవులకందె స్వర్గసౌఖ్యము కలుగున్॥

శ్రమికుడు

మ॥ పగలెల్లన్ పనిచేసి కష్టపడితిన్; ప్రాణంబులర్పించితిన్;
సగబాలైనను కూడుచేకురదుగా; సాయంత్రమయ్యెన్ కటా!
మగనాలిన్ పసికూనలన్ జగతిపేమార్గంబునన్ సాకగా
నగుపించున్ విలపించుకూలిజనుడాహా! యెట్టిదుష్కాలమో?

క॥ బాలురు, వృద్ధులు, పురుషులు
స్త్రీలను భేదంబులేక సేవలగొనుచున్
శీలము, మానము చెడునని
శ్రీలోలుడు చిత్తమందు చింతింపడుగా॥

శే॥ వెం॥ రాఘవఅయ్యంగార్

జమీన్ రైతుల ఘోష

(బొబ్బిలిపాట మాదిరి)

రామరామ రామాభిరామా రామా శ్రీరామా
లోకనాయకా పావననామా లోకైకరామా॥ 1

పంటలుపోతూ భాగ్యముపోతూ బ్రదుకు భారమైతే
తంటాల్పడుతూ వ్యవసాయముతో తన్నుకు చస్తుంటే 2

ఎండిందా, పండిందాయని రైతును ఎవ్వడడుగుతాడు
పండినపంటకు చేనుమీదనే పన్నుల నిర్ణయమా? 3

ఆకుమడికి నీళ్లేదని రైతులు హడలుచుందు రొకచోట
ఏకు మేకువలె బకాయితెమ్మని ఏడ్పిస్తారాచోట 4

పెట్టుబళ్లయిన గిట్టుటలేదని కొట్టుకొందు రొకచోట
పెట్టుబళ్ల మీపన్నిక్కడ బెట్టమందు రాచోట 5

దూడలగడ్డే మిగులలేదనుచు దుఃఖింపుదు రొకచోట
దూడలనన్నిటిని తోలుకుపోయి దుఃఖపెట్టుతా రాచోట 6

కట్టెపుల్లలను అడవులలోపల కొట్టనీయరం డొకచోట
కొట్టుకువస్తే మోపుకణాయని కట్టెలాగుతా రొకచోట 7

పేష్కస్సుకులేకుండే రైతుకు పెచ్చుపన్నులం డొకచోట
మాసూల్దారుకు మామూలండి సముద్దారుకొక మామూలండి
కరణంగారికి మామూలండి మునసబుగారికి మామూలండి 9

తాణేదారుకు మామూలండి షరాబుగారికి మామూలండి
హెడ్డుగుమాస్తా మామూలండి గుడ్డిగుమాస్తా మామూలండి
చిన్నదివానుకు పెద్దదివానుకు మేనేజరుకు, సెక్రటరీకి
ఖుద్దుగుమాస్తా, సద్దుగుమాస్తా, కోడిపందెముకు, గొర్రె
పందెముకు 11

కూటికి గుడ్డకు, చీటికి మాటికి
ఏదో పేరున ఎవరో ఒకరికి యిచ్చితీరాలి
లేదంటే ఆ రైతుకు సుఖమిక లేదనుకోవాలి 12

ఆరోవంతున పన్నుగట్టమని భారతమందున వ్రాస్తే
ఈరోజుల నెవ్వరువినునది యేరైతయినా వస్తే 13

ఎప్పుడైన మనజమీనా రైతుల కేమున్నది రహదారి
ఇప్పుడైన మేలుకోకపోతే యింక ముందుగోదారి 14

ఇష్టమువచ్చిన యప్పుడు రేట్లను హెచ్చించుట మానాలి
కష్టమువచ్చిన చోట్ల రేటులను క్రమముగ తగ్గించాలి 15

ప్రమాదములచే పంటలు చెడితే రెమీష నిప్పించాలి
జమీనురేటులు రైతువారితో సమాన మనిపించాలి 16

జమీప్రదేశపు జలాధారములు మరమ్మతు చేయించాలి
రమాకమీ నిర్ణయకాలముకు సర్వే చేయించాలి 17

జమీలకెల్లా జలాశయపు సంరక్షణనిధి ఉండాలి
జమీందారులే నిధికిరాబడి చందాలను యివ్వాలి 18

కోర్టులోని డిక్రీపొందక యే కూడదు ఆస్తిజప్తు

పట్టుజేబులో నిప్పువంటిదీ జమీనురైతున కిస్తు

గమతంభూమీ గట్టూ పుట్టా
చెట్లూ, చేమలు కట్టె కంచా
అడవుల బంపరు లందున గడ్డి
వుంతలు, దాదులు డొంకలు చెరువులు
మందబయళ్లు కళ్ళపు భూములు
గోభూములు మరి రుద్రభూములు
కాలువలన్ని గట్లతో సహా 19

గ్రామములందున పంచాయితులకు గాను వదలవలెను
ఏమాత్రము ఖనిజాల్నిధులున్నా ఏలుబడికి పోవలెను 20

పట్టుబట్టి యివిరయితుల హక్కని ప్రకటించవలెనండి
ఎట్లుఅయిన దాస్యపుజీవనమునకు ఎగరగొట్టవలెనండి 21
రయితుసీటునకు జమీందారులను రావద్దని చెప్పండి
రయితుజాతిలో శక్తియున్నదీకీతి నంచు చూపండి 22
ఆంధ్రజమీందారీ రైతులకిది యదను లేచిరండి
అంధప్రాయపు టాచారంబుల నవలకు త్రోయండి 23
ఎస్టేటుద్యోగుల చేతులలో ఎన్నాళ్ళబాధ?
నష్టముకష్టము లెంతకాలమిక న్యాయము లేనేలేదా? 24
ఎన్నగలరె సంఘశక్తియింతని ఎవ్వరైన తుదకు?
ఉన్న బాధ లందరేకమైతే ఉండగలవె మనకు? 25

యువకుల దండయాత్ర

వెలిగించండీ జ్ఞానజ్యోతిని
ఉబికుబికొచ్చే వేడిరక్తముతో
ఆకలిమంటల వేడిపొంగుతో
యువకుల్లారా! రండీముందుకు॥ ౧

కర్షక కార్మిక సౌఖ్యంకోసం
రైతుసంఘములు కార్మికసమితులు
స్థాపించండీ యువజనసమితులు
యువకుల్లారా! రండీముందుకు॥ ౨

కూడుగుడ్డలే కరువైపోయిన
దోపిడిహేయపు పనిగిమారిన
కార్మికులందరి సౌఖ్యంకోసం
యువకుల్లారా! రండీముందుకు॥ 3

బూజపట్టిన పాతచెరలను
ముసలినిరాశల మూలుగులన్నీ.
శరవేగంతో తెంచుకురండీ
యువకుల్లారా! రండోయిముందుకు॥ ౪

[illegible]శౌర్యమె తాండవింపగా
జాతితేజమె దిక్కులబారగ
స్వేచ్ఛాహోమపు సమిధలుగండీ
యువకుల్లారా! రండీముందుకు॥ ౫

కృత్తివాసతీర్థులు

రైతు పాటలు

సింహం సింహం
కర్షకసింహం
గర్జించింది.
ప్రళయకాలమున
రుద్రమూర్తివలె
కురుక్షేత్రమున
భీమమూర్తివలె ॥సిం॥

నదులు సంద్రములు
పశు పక్ష్యాదులు
మనుష్యసంతతి
మార్పులికాయి ॥సిం॥

కవులు కలములను
పరువెత్తించిరీ
వీరులుకత్తులు చే ధరించిరీ
విజయదుందుభులు
మారుమ్రోతలిడె ॥సిం॥

కూలీలందరు
కదనము దిక్కుకు
రైతులందరు
రణరంగమునకు
శత్రుసైన్యముం
ఓడించంగా
కోదమసింగముల
గతినురికారు ॥సిం॥

వీరాంగనలూ
వీరమాతలూ
మహిషాసుర
మర్దనిగతి జయ్
జయధ్వానముల
జగతిగదలగా
కష్టజీవులా
రక్తముపిండే
పందువంటి సంసారములన్నీ
వర్ధిల్లవృత్తిచె పావనరించే
కోటీశ్వరులు బూర్జువవర్గం
లాభములేదని పెదవివిరిసిరీ
గడగడలాడిరి ఆగర్జనలకు ॥సిం॥

శెట్టిపల్లి వెంకటరత్నం

క ర్ష క శ క్తి

ఉ॥ భారత దేశవాసులకు పల్లెలె యాయువు పట్టువానిలో
ధారుణి దున్ని జీవనము ధర్మముదప్పక జేయు రైతు సం
స్కారము లెన్ని యోకలవు క్షామమువచ్చెను నేఁడువారికే
తీరునె దేశదాస్యమిక దీరక రైతుల కష్టమింతటన్.

ఉ॥ భాగుగ జీతబత్తెములబ్బుచు హాయిగనుండునట్టి యు
ద్యోగులకెప్పుడైన మదిఁదోచునె కర్షకులొందుకష్టముల్
నాగలిబారవైచి 'ఇదినా పనిగాద'ని రైతుపల్కుచో
నేగతి వీరిపొట్టలకు నీవిగ కూడు లభించునోగదా.

కప్పగంతుల సత్యనారాయణ (వాహిని)

నే టి రై తు

పొదుగులేని పాడియావు
బక్కచిక్కిన దుక్కిటెద్దు
హారమెఱుగని ఆలుబిడ్డలు
ప్రాణమాత్రుడై పంటకాపు
పంటపండు తిండి తరుగు
ప్రత్తిపెరుగు వస్త్రమరుదు

వృత్తివదలి విద్యకోరె
ఆశపాలయి అప్పుచేసె
కోర్టులెక్క కోలుపోయె
ఆస్తితగ్గి అల్పుడాయె
ప్రాణమాత్రుడు పంటకాపు
వశతిలేదోయ్ పల్లెటూర
సుఖములేదోయి రైతుబిడ్డకు
ఇరుకు ఇల్లు ఇంద్రభోగము
మురికిచెత్త ముంగిటుండు
పేడపెంట ప్రక్కనుండు
బండ్లుపోని బాటలుండు
పొలమునిండా ముండ్లుజేరె
త్రాగునీరు తీరులేదు
డబ్బుపోవు జబ్బుజేరు
దారిలేక దీనుడయ్యె
పండువంటి పంటకాపు.

వనవిహారి (చిత్రగుప్త)

రైతుపుత్రా మేలుకొనవయ్యా

౧ ముందుగానిను నీవెరుంగుమయా జగమంతనీవై
గ్రందుకొని యాధారపడినదయా!
అందముగనీ చేతియన్నము పొంది మహదానంద
మొందుచు
మందవై జీవంబులల్లావె వందిగణమటునిను
స్తుతించెడు ॥రైతు॥

౨ హలముబూన్చిన సృష్టియౌనుగదా కళ్లమున ధాన్యపు
ఫలమునూర్చిన స్థితి కలుంగుగదా!
మెలకువతో నీబలముచూపక, తెలియజాలరు
కలిమిపుత్రులు కుడువనిలువను, కూర్కపెట్టను రైతు
బిడ్డడె రక్షకుండని ॥రైతు॥

3 శక్తిలేదని తలచబోకయ్యా సాహసము వలనను
ముక్తికలదని తెలిసికొనుమయ్యా!
వ్యక్తిపరము వితండవాదము సత్యదూరము భాగ్య
భోగ్యము,
ప్రాప్తిలేదని చప్పరించకు, దీక్షయొక్కటె సర్వ
దార్ఢ్యము,
రిత్తమాటల ప్రొద్దుపుచ్చకుమా! పని భారమని
తలమెత్తు భయమును లెక్కచేయకుమా!
భక్తితో నొకమారు రంగని చిత్తముగ
ధ్యానంబు చేయుము మహత్తరంబగు కార్య
జాలము మెత్తనైకను పట్టునప్పుడె ॥రైతు॥

మాకొద్దీ జమీందార్లపొందు

మాకొద్దీజమీందార్లపొందు - మా - ప్రాణాలపై పొంచి
మానాలు హరియించె ||మా||
పంటబోయినగాని - పన్నులవిడువక - "రెంటుసూట్లు"ను
వేసుతారు -
ఆవెంట జప్తుజేసుతారు - యేజెంటును ఉసికొల్పుతారు -
యిక కాదంటె మమ్ములను - కాల్చిపాకేస్తారు ||మా||
ఏడాదికేడాది - కెక్కువపన్నేసి - యీభూమి మాదేనంటారు
మమ్ము కూలికి దున్నమంటారు -
మమ్ము వేధించి దోచుకుంటారు -
వారి-దౌర్జన్యములెప్డు-తొలగిపోవునోదేవ ||మా||
చెరువులు తెగెనంచు చెప్పుకుంటేమాదు - మొరలె పెడచెవి
బెట్టుతారు - కరువు కాటకాలను చూడరారు-
శిస్తు - తరుగుబెట్టి గుంజుతారు -
వీరి - కఠినపాలనవేగ - కడదొలచుమో దేవ ||మా||
ఎకరాకు "డెబ్బది" - యెన్నాళ్లు బ్రతికేము - సకలము గుం
జేసినారు - మమ్ము - వికలాంగులను జేసినారు-
కొంపలకట గుల్లలుజేసినారు -
యికమాకు దిక్కెవరు - యీబాధపడలేము ||మా||
పన్నులభారము-పడలేము మాతండ్రి-కన్నుల నీరొలుకుతాయి
మా - కష్టాలు వేనవేలోయి -

చెపితే - వినిసహించగలేరోయి -

సర్కార్ గ్రామాలకైన_సాగిపోతముగాని ॥మా?

పన్నులువిధించుటలో - పద్ధతేమిలేక - కన్నుగానకదంచుతారు

పండిన - పన్నిస్తును ఊడుస్తారు -

కూలి - కన్నా రైతుకు మిగులనీరు -

యి - కెన్నినాళ్లు రైతుయేడ్చి బ్రతికుండేను ॥మా॥

కలకాల మెండనక-కష్టించి పండించి-కడవాడు మాకడుపుగొట్టి

మాదు - కొంప భగ్గునమండబెట్టి -

మాదుకండ్లల్లో దుమ్మెత్తికొట్టి -

వారు-కళ్లములో గింజైన - మళ్లకుండజేస్తారు ॥మా॥

పన్నులభారాలు-పబ్లికులంచాలు-పైగా కోర్టుఖర్చులోయి

వీటి - భారమెప్పుడు తొలగునోయి_

రైతుకు హాయిగ - బ్రతుకెప్పుడోయి_

యీదుష్టపద్ధతి నెప్పుడు-తొలగింతువో దేవ! ॥మా॥

రైతుమేలుకోక_-రాగిదమ్మిడైనా-ఖర్చుసేయకబూనుకోరు

దుఃఖకరముచెప్తే వీరితీరు_

పోలో - ఆటలకు ధారబోస్తారు -

ప్రజలడబ్బని వీరు పరిగణించగబోరు ॥మా॥

డిక్రిఅమలుకుబెట్టి - డిప్పచేతులోబట్టి - ఓట్లబిక్షకువచ్చుతారు

వారు - వలదంటె మాటవినుకోరు

మాకష్టాలు జూస్తేనన్నారు

యికకాదంటె మమ్ములను కాల్చిపారేస్తారు ॥మా॥

పశులదొడ్డికిగొట్టి-పాడిబర్రెనుగట్టి-ఓటివ్వమని చంపుతారు
వేరు - మాట నోటికిరానీరు
దుష్ట - కోటిని ఉసికొల్పుతారు -
మాను - నోటికి సంకెళ్ళేస్తారు -
కడకు - ఓటుదీసుకపోయి - చేటుమూడుస్తారు ॥మా॥

రైతుప్రక్కసబోయి - రాజశాసనసభలో -
రైతుకే చెడుపెత్తుతారు -
శిస్తు - ముజరాచట్టముకు రానీరు -
అది - భూస్వాము యిష్టమంటారు -
అందు - కందర్ని లోగట్టుతారు -
మమ్ము-తొలగియందరువారి-వలలోనబడతారు ॥మా॥

శాసనసభకంట - చెపితే సిగ్గులచేటు - మాప్రక్కబోతార
టోయి-పోయి-మాకొంప గూల్చుతారోయి-
కడకు - మా కెవరుదిక్కు రారోయి -
యిట్టి మాటలన్నారంటె మాడ్చివేస్తారోయి ॥మా॥

లంచాలైనబెట్టి-రాజకీయవేత్తల-మంచిత్రముప్రక్క ద్రిప్పు
తారు - తమ - వంచనమును తెలియనీరు -
బలే - మంచివారని వ్రాయిస్తారు
ప్రపంచానికి పేరు - బాగుబాగనిపిస్తారు ॥మా॥

నె॥ వెం॥ రామానాయుడు

ధనికుని తత్వము

ధనిక సాహుకారు న్నాపేరు ధనమే నూవూరు
కనికరమునకును మాంకును సతతము కలలో ననువేరు॥ ౧
కాలము కనిపెడతా ఒక కానీ అప్పిస్తా కల
కాలంబును నీఆర్జనమును నా ఖాతా జమకడతా॥ ౨
ధనము చేరగానే పనియంత్రంబును దించేస్తా
దినవృత్తులు చంపేసి కూలిపనులను కల్పిస్తా॥ 3
ధనమిది కుశీచేత పండిన దినుసు యెడముచేత
ధనమీయను వెలయిస్తేకాని తినకేయను తిండి॥ ౪
నూటను యేబడికి పనిపాటులు పల్లిస్తి ఒక
పూట మాత్రభుక్తి ముప్పది పాటక జనులకును॥ ౫
తెక్కిన యిరువదిమంది నా ప్రక్కనగల సిబ్బంది మేమే
త్రొక్కిన భూమీతేమ ఎమరెక్కట కెవ్వరితరము ౬
మహాత్ముడే అయినా అతని మాతామహుడైనా
సహాయమెటుచేస్తారో చూడబోనీక పోయేమా॥ ౭
కోటిసూకలిస్తే వారి కాటకమారేనా ఆశలు
జల్లుతుపులంటు పేళ్ళనెయొక అమృతమనెంచేరు॥ ౮
పేదలపక్షంబు దీనికనాథులు శ్రీమంతుల్ కుల
భేదముతో కొలువిరమూపుతుమా జూదమునాడెదము ౯
సహకారములంటూ వోటు
సభలు సదువులంటూ కుహనా
గీతలతో యిప్పటి తహతహలారేనా?

గరిమెళ్ళ సత్యనారాయణ

ఓటు పాటు

రైతుకే ఓటివ్వవలెనన్నా! నీకష్టసుఖములు
రైతుప్రతినిధి చెప్పగలడన్నా!

రైతునని ఓట్లడిగితీసుక రైతుకొంపల గూల్చుపట్లను నీతి
గాదను జ్ఞానమునవిడి గోతిలోపల ద్రోయకుండెదు ॥రైతు॥

దారిడొంకలు లేనియూళ్లన్నా! మన పల్లెకొంపలు
దమ్మిడీకి పనికిరావన్నా!

దారిడొంకలు లేకధాన్యపు ధరలుతగ్గియు పంటపాడై!
తేకొనుటకు శక్తినా దారిరైతుకు తెన్నుజూపే ॥రైతు॥

శిస్తుభారము హెచ్చెగదరన్నా! పంటెల్లవ్రాడ్చిన
శిస్తుమట్టుకే లోటుగదరన్నా!

శిస్తుభారము హెచ్చెరైతుల చిక్కులెల్ల మిన్నుముట్టె
కస్తిహెచ్చెను ద్రవ్యమునకీ కష్టమునుదీర్చేటియోధుడు ॥రై॥

విందుతిండికి లొంగవలదన్నా ఒకపూటతింటే
ముందుఆకలి పీరుపెట్లన్నా!

విందుతిండితో మోసపోయి మందమతులకు వోట్లనిచ్చి, అందు
లోపముదెలిసి వెనుక కుందలాభము లేదునిజముగు ॥రైతు॥

మంచిచెడ్డలు నరయవలెనన్నా! లోకమ్మునడవడి
కొంచమైనను తెలియవలెనన్నా

మంచిచెడ్డల జోలిమాని వంచెనచేసి కడుపునింపిన
పొంచినిన్ను అధోగతికిద్రోయించుకాలము వచ్చుచున్నది॥రై॥

ఓటువిలువ తెలుసుకోనరన్నా ఒకపూటతిండికే
ఓటుయిచ్చుట సిగ్గుచేటన్నా!

ఓటుతోనే ముందుస్వేచ్ఛా కోటపట్టగ వలసియున్నది
నేటికైనను నిదుర మేల్కొని దాటిస్వార్థముపాయముతో ॥రై॥

ముందునాలుక జారనందన్నా! అభ్యర్థులెవరో
పొందుగా యోచించి చెప్పన్నా

ముందునాలుక జారి యోగ్యుల క్రిందజేసియు పరులకొసగిన
అందుకలిగెడి చెరుపుకై మన మనమందరము కుందెదము
గావున ॥రైతు॥

ముందుకాలము రైతుదేనన్నా! నిదురించకనునీ
వంతుపాల్గొన సిద్ధపడుమన్నా!

ముందుకాలము లోన నీవానందపడగల రేఖలున్నవి
కందువదలక తెల్లవారక ముందెస్థానము నాక్రమించవు॥ రై॥

పాలనమునీ చేతిలోదన్నా నీవెన్నుకొన్న
ప్రతినిధియె పెత్తందారన్నా!

పాలనంబున కెవడుయోగ్యుడో! ప్రథమమున యోచించకుండిన
పాలనముచెడి పోగయిప్పటి పాలనమె మేలంద్రుగావున. ॥రై॥

కులముతోమన కేమిజోలన్నా! కష్టించిమన్నే
కులముఒక్కటె తెలుసుకోరన్నా!

కులముకత్తుల బెట్టిమనలో వలనుభేదము రగులజేసి
బలముసంపా దింపనెంచెడి తులవతనము వీడిమన ॥రైతు॥

రాచబిడ్డకు రైతుకస్తే మెరుక

ఓటు వోటనియేవు వోటు నిమ్మనియేవు
ఓటు నీ కెటులిత్తుమో, రాజా!
ఓటు నీ కెటులిత్తుమో ?

కాడుడిపి పాడుడిపి, కష్టనష్టాలోర్చి
పండినా యెండినా, దండుగో ధర్మమో
పస్తుపడుకున్నాము శిస్తు నీకిచ్చాము ॥ఓట్లు॥
బిస్సుమన్నాము వేటిపోట్లు దున్నాము
గొడ్డుబిడ్డా గోడుగోడు మనిపించాము
వడ్డితో నీసొమ్ము తెచ్చి నీకిచ్చాము ॥ఓటు॥
పూటొక్కయుగముగా పొద్దుల్లుపుచ్చుతు
కాటకాలుదాటి యేటివఱదలుదాటి
చేటుకప్పి వొక్కవోటు గడియించాము ॥ఓటు॥
చీనిచీనాంబరాల్ సిటుకురవసెల్లాలు
సరిగవల్లెలకోడలు బరువెక్కుదొరబిడ్డ
వరిపేదరైతు నెతలాడునా నీచేత ॥ఓటు॥
మట్టిలో మాతోడబుట్టి మట్టిలొ పెరిగి
మట్టిమాతో పిసికి మాకు చేదోడుగా
చెట్టపట్టాల్ మాతో పట్టురైతుండగా ॥ఓటు॥
దొడ్డదొరబిడ్డవని దోసిలొగ్గుతాము
పెద్దపీటేస్తాము వద్దనిలబడతాము
ముద్దుచేస్తే పెద్దగద్దెక్కుతానంటు ॥ఓటు॥

ఎండకన్నెరుగవూ మేడుమేడలమీద
పండుకొనికారులో పరవళ్లుపోతావు
రాచబిడ్డవునీవు రైతుకష్టమెఱుక ? ||ఓటు||

గీతము, (కృష్ణాపత్రిక)

దరిద్రమూర్తి

శుష్కదేహము నీది కూలీ-[illegible]
జీర్ణవసనము నీది కూలీ
మెడతెగని పనినీకు కూలీ-కాని
కడుపునిండని బ్రతుకు కూలీ
మరలలో మరవైతి కూలీ-కాని
కరవయ్యె సౌఖ్యమే కూలీ
మేడమిద్దెలు కట్టు కూలీ-నీకు
నీడకూడా లేదు కూలీ
యంత్రాలు నడపెదవు కూలీ-ధనిక
తంత్రాల నెరుగవే కూలీ
'కష్టపడితే సుఖము' కూలీ-అది
నష్టమే నీపాల కూలీ
ధనికతత్వము అదే కూలీ-చేసె
దారిద్ర్య మూర్తినో కూలీ.

వనవిహారి (చిత్రగుప్త)

అడ్డేది! ఎదురేది!

రైతులశక్తి కార్మికశక్తి
దేశముక్తికి దివ్యతారకము
ఆకలిమంటకు అగ్గినిప్పురా
కూలీరైతుల ఘోషతగిలెనా
కూలిపోవును రాజ్యాలన్నీ
పటాపంచలా వైభవమంతా. రై॥

రైతుక్రోధమూ కార్మికక్రోధమూ
ప్రళయతాండవము పుంజిదారులకు
జామీందారులకు సింహస్వప్నము రై॥

కూలీరైతులు చేతులుముడిచిరా
లోకాలన్నీ ఘోషిలిపోవును
దిక్కుదిక్కునా ఆకలిమంటా
కోటీశ్వరులకు చక్రవర్తులకు. రై॥

రైతులశక్తికి కార్మికశక్తికి
అడ్డేదీ? ఎదురేదీ!
ధనమదాంధతా తగులబడిపోవదా
ఏడుసంద్రముల నేకముచేయుదా. రై॥

రైతులప్రేమ కార్మికప్రేమ
విశ్వమంతటా అమృతవర్షమె
విరాజిల్లును దయాధర్మములు
విజయదుందుభులు మారుమ్రోతలిడు. రై॥

శెట్టిపల్లి వెంకటరత్నం

విజయగానము

రైతు కార్మిక రాజ్యస్థాపన
చేయగావలె లెండు లెండో.

తెలుగుయోధుల విజయఢంకా
తెలుగువీథుల మారుమ్రోగెను
తెలుగుకీర్తి వెలుంగుదిక్కుల
తేజరిల్లెను సూర్యుపగిదిని. రైతు॥

తాటిఎత్తున పొంగివచ్చెడి
రైతుకార్మిక వాహినీలో
ధననిరంకుశ బలములన్నియు
దగిలికొట్టుక పోవగానే. రైతు॥

వీరభారత సార్వభౌముడు
వీరజవహ్వారి అండనుండగ
రైతుభారత సార్వభౌముడు
రాజరంగా త్రోడునిల్వగ. రైతు॥

వృద్ధనాయక దీవనలతో
యువతులెల్లరు ముందునడవగ
సోషలిస్టు యువకయోధులు
సంగరంబున ముందునిల్వగ. రైతు॥

తుంగభద్రా కృష్ణవేణీ

గౌతమీ కావేరికన్యలు
రైతుకార్మిక విజయగానా
లాపనముచే పొంగుచుండగా. రైతు||

ఆగరాదీ అగ్నిజ్వాలలు
అణగరాదీ విజయఘోషలు
రైతుకార్మిక రాజ్యస్థాపన
జేసిభాసిలు నంతదాకా. రైతు||

శెట్టిపల్లి వెంకటరత్నం (వాహిని)

గుండెమంట

స్వార్థపరులైన లోభుల యంకయందు
కులుకుచున్నది కలుముల కలికినేడు
స్వార్థపరులైన లోభుల యంకమందు
ఎపుడునుంప గజ్జెలతల్లి యెక్కగలదు. 1

గోటులాదిగ నార్జించి కూడబెట్టి
పేదకడుపుల గొట్టెడి వృత్తిగాక
యేబిరుదు గాంచినతడు రక్షించినాడో?
స్వార్జితమ్మెంత నిరుపేద వానికొసగి. 2

స్వర్గనరకాలు పాపపుణ్యము లటంచు
దేవతలు రాక్షసులటంచు దీర్చికూర్చి
ప్రజలభావమ్ములను జేతబట్టినార
లరయ ధనదాసులైన మతాధిపతులు.

ఎవరికర్మమ్ము వారి నేర్పించునంచు 3
దీక్షినాఁడెవ్వఁడో స్వోదరార్చకుండు
మువురుమూర్తుల సృజియించి ముడిసిపోయి
కరములొగ్గె నెవండొ యజ్ఞానియొకఁడు. 4

ప్రజలలోనున్న యైక్యభావముల నెంచి,
యెవరికర్మము వారలదెయటంచు
విడివిడిగఁజీల్చి నటియించు నడక నేర్చి
వీరలెల్ల రుద్ధారకులైరి—మారి. 5

న్యాయమన్నది పెద్దలయందు లేదు,
న్యాయమన్నది ధనికులయందు లేదు—
న్యాయమన్నది పిన్నలయందుగలదు,
న్యాయమన్నది పేదలయందుగలదు— 6

మనుజుని సృజించె-దేవుడన్మాట—మాట
మాత్రమెద సందియము! కాని మానవుండు
దేవుని సృజించెననుట సందియము లేదు
దేవుడెవ్వఁడు మానవజీవికన్న? 7

మండిపోయెడి కడుపుతో మాడుకంటె,
పొంగునెత్తురతోఁ జనిపోవవచ్చు;
పండ్లనూరును పేదజీవించుకంటె
ఎప్పుడో, ముందె, కథముగించవచ్చు! 8

ప్రయాగ కోదండరామశాస్త్రి

బొబ్బిలి రైతుల ఘోష

శ్రీరామ రామా రామ సీతాపతే రామ
లోకనాయక శ్రీరఘురామ లోకాధిపరామ
బొబ్బిలి జమీందారీ రైతుల బొబ్బలు వినరయ్యా
విన్నవించెదము కష్టసుఖంబులు వివరంబుగ మేము
అన్ని విధంబుల మాపనిజూడ నడుగంటిపోయె
తిన్నగ దినటకు అన్నమయినను కన్నతండ్రి లేదు
మెన్నాళ్లిక మేము యీ కష్టముతో యెట్లుండగలము?
కన్నబిడ్డలౌ రైతులమొరలు వినవలె నిటుపైని
చాలహెచ్చుగా పన్నులుండెను చౌకయ్యెను ధరలు
గరిసెడుధాన్యము అమ్మదమన్నను సరకు జేయరెవరు ॥రా॥

చోళ్లుపండినను ఆళ్లుపండినను
పెసలుపండినను బెల్లంపండిన
గంటెలుకూడ గరిసెలు పండిన
సెనగకాయలవి చెడపండించిన

తక్కువధరలు హెచ్చుపన్నులు దారిలేదుమాకు
జమీందారులు పన్నులిమ్మని చాలబాధపెట్టి
ఊరూరునకొక సముద్దారును నొప్పగబంపించి
వేగమె శిస్తులు గట్టమనుచును వేపుకుతింటారు
కంచం, ముంతలు జప్తుని మాపై కన్నులెర్రజేసి

"తలుపుతియ్యరా పశువులిప్పరా ఱంతామని మమ్ము"
బంట్రౌతులను బంపుచుందురు భరియించఁగలమా?
రంగూన్ బర్మా పారిపోయెదము రాజుగారి భూముల్
వ్యవసాయంబులు సేయజాలము వదలిపెట్టుతాము
అని మేమెంతయు నేడ్చుచుంటిమి ఆలింపరు మొరలు॥ రా॥

నీకు తెలియని యంశములేవి?
నీకు తెలియని సంగతులేవి?

కాల్లువజూడ నేబలోనేటా గలసిపోవుచుండు
బట్టీ మరమ్మతులు చేయించక పాడౌచున్నాది
వెట్టిలెంతని మేముచేయుదము విసుకుపుట్టె మాకు
యీకష్టంబులు జమీన్దారులు యించుకైన వినక
మంత్రిపదవిలోనుండి మమ్ములను మరచియున్నవారు
సాలాఖరులోగా పైకము చల్లగదెమ్మంటె
ఏలాగిచ్చుట యిప్పుడుదెల్పుము యిట్టికష్టదశను
కట్టుకొనుటకు గుడ్డలేకను కడుపు తిండిలేక
మలమల మలమల మాడుచుంటిమి మాదేవవినుమ ॥రా॥

త్రోవలేకమరి తెన్నులేకయే
దారిలేక దరిగానరాకయే
ప్రాపులేకమరి దాపులేకిటుల

యీజమీాల భూములుదున్నుట కెంతనోచినామొ
యిన్నికష్టములు మాకేబట్టెను యెంతపితాఘుదుము?

మావలెరైతులు ఎందరోగలరు మానవలోకమున
అందరివలెనే మేముపుట్టితిమి అయినగాని మమ్ము
గవర్నమెంటు రైతులపాటు కనుల జూడబోరు
గవర్నమెంటు రైతులుచెల్లించిన కాస్తవన్నులకును
మెన్నో? సౌకర్యములొంగూర్తురు నెంచగ వారలకు
మృగములవలెనే మమ్ముజూతురు తగువెక్కడిదింక
యింకమాకు వేరే ప్రతిఫలము యిలలోపలలేదు
గవర్నమెంటురైతుల సౌఖ్యంబులు గాంచినవారలకు ॥రా॥

పారశాలలును పారుకాలవలు
రాచబాటలును రమణీయంబగు

పశువులు బీడులు వారికిగలవు పరిమితిలేకుండ
బండ్లైనను మరికదలాడుటకు బాటలైన లేవు
రయితుల కెంచగ సౌఖ్యంబనియెడు రక్షణలేకుండ
చెన్నపట్నమున జేరి ఖర్చులను జేయుచున్నవారు
గాని దీనులౌ రైతులమొరను కలనైనను వినరు॥ రాము॥

పోలాటలలో పూతోటలలో
నీలగిరులలో గాలిషికారులలో
మేలువేటలలో మిచుసంగతులు

చాలహాయిగ సౌఖ్యమొందెదరు సందడితోవారు
వారికిమాకు దేవుడనీవు వాసుదేవమూర్తి

యీరీతిగ మాగతియున్నదియని నేడ్చుచుండగాను
ప్రొఫెసర్ రంగా గారిచ్చటకు పొందుగానువచ్చి
నిద్దురబోయే రైతులందరి నేర్పుతోడ లేపి
జమీందారి సేనలతోమీకు జరుగురు లేదనుచు
భాసురంబుగనొక్క సంఘమును వాసిగాను నిల్పి
జమీందారి కష్టంబులనన్ని చర్చించిరి వారు
రయితురక్షణముఖ్యంబనుచూ రయితులకును దోచె॥

రామా — రామా॥

పురిజాల వెంకటప్పారావు,

ఎగరాలి, ఎగరాలి

ఎగరాలి, ఎగరాలి మనయెఱ్ఱజెండా!
అమరు బెమరూలేక, అడ్డేదియును లేక ॥ఎగ॥

సామ్రాజ్యవాదంబు సమసిపోవంగ
ధనికవాదంబింక దగ్ధమైపోవ ॥ఎగ॥

కూలోళ్ల గొంతులో కొనప్రాపిరుంటేను
పేదరైతూమేన, వేడిరక్తంబుంటె ॥ఎగ॥

కార్మికుల్, కర్షకుల్ కరము కరమూ గలిపి
జై మనకు జైయంచు జేజేలు కొట్టంగ ॥ఎగ॥

తుమ్మల వెంకట్రామయ్య (ప్రభ)

జన్మభూమిని

జనులెల్లరికి నేను జన్మభూమినిరా
భేదించవయ్యా అసమానభేదముల
ఆనందమున నన్ను అలరించువారు
మీరలే మీరలే మేలుకొనుడింక ||జను||

ఆసపోతులకంత అధికారమేలా
మోసకృత్యములందు మోహంబులేలా ?
పెద్దలకు లాభాల బొంకుల్లనిండా
పేదలకు దుఃఖాల హృదయాలనిండా ||జను||

నాదినాదనెడి అన్యాయంబుపోవు
మనము మనదనెడి సద్భావంబుపాడు
మీయిళ్లు మీసుఖము మీధనముతోనె
మేదినీతలమెల్ల మెరయుచుండాలి ||జను||

సైన్యాలు వార్నెప్పుడు రక్షించవలెనా ?
కర్షకుల కార్మికుల శిక్షించవలెనా ?
భాగ్యవంతుల వైభవములంటె నాకు
బాధించు వ్రణములని బాగ తెలియండి ||జను||

కర్షకులు కార్మికులు కలవండి వేగ
వార్షికోత్సవముల జరుపండి వేగ
ఆనందమున నన్ను అలరించువారు
మీరలే మీరలే మేలుకొనుడింక ||జను||

గరిమెళ్ళ సత్యనారాయణ (వాహిని).

అవనిదేవి ఆనందము

జనగణము జయమునకు జయభేరికొట్టు
అవనిదేవిని నన్ను ఆనందపెట్టు ||జన||

పెరనిరంకుశతలను మెడబట్టినెట్టు
ధనికయుగమునకు పెరటి దారిచూపెట్టు ||జన||

కర్షకునితలపై కిరీటమునుపెట్టు
కార్మికుల కండరికి పట్టంబుకట్టు ||జన||

భాగ్యాలు సరిగాను పంచుకోండయ్యా
భోగాలు తగినట్లు పొందండి మీరు ||జన||

సకలజాతులు ప్రజలు సకలదేశములు
సోదరత్వముతోడ శోభించుడయ్యా ||జన||

అధికారమొకనిపై నొకరికొద్దయ్యా
స్నేహపథమొక్కటే క్షేమకరమయ్యా ||జన||

గరిమెళ్ల సత్యనారాయణ (వాహిని)

odhra Press, Egmore, Madras.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA129B124
పుస్తకం పేరు	రైతుభజనావళి
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	91
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	IV, 188
లేని పేజీలు	I,II
తయారు చేసినది	Navya
పేజీలు విడదీసినది	Thalin
స్కాన్ చేసినది	Ashwini
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good